నవతెలంగాణ 1
హైదరాబాద్
గురువారం 16 ఫిబ్రవరి 2023

మనుస్మృతిని ఎక్కడ ఆవిష్కరిస్తే అక్కడ అడ్డుకుంటాం

నవతెలంగాణ-ఓయూ

ప్రపంచ మానవ హక్కుల ప్రకటన 1948 ప్రకారం భారత దేశ రాజ్యాంగ సమానత్వ సూత్రాలకు విరుద్ధమైన మనుస్మృతిని ప్రపంచంలో ఏ దేశం అంగీకరించదనీ, ఆర్య అసమాన వర్ణ కుల ధర్మాల పరిరక్షణ కోసం ఏర్పడిన మనుస్మృతిని 1927 డిసెంబర్ 25న భారత రాజ్యాంగ పిత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తగలబెట్టారని దక్షిణ భారత సమితి కన్వీనర్ డీన్ ఫాక్టర్‌కి ఆఫ్ ల ఉస్మానియా, తెలంగాణ విశ్వవిద్యాలయం ప్రొ. డాక్టర్ గాలి వినోద్ కుమార్ అన్నారు. బుధవారం ఓయూలో తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రాచీన రాజ్యాంగం పేరుతో బ్రాహ్మణులు ఆగ్రవర్ణాలు నయా బానిసత్వాన్ని బహుజనులపై రుద్దడానికి తిరిగి ప్రయత్నిస్తున్నారనీ, వారి ప్రయత్నాలను తిప్పికొడతామన్నారు. వాడ వాడలా మనుస్మృతిని తగలబెట్టాలని పిలుపు ఇస్తామనీ, భవిష్యత్తులో దాన్ని ఎక్కడ ఆవిష్కరించినా అంబేద్కర్ వాదులుగా రాజ్యాంగ సమానత్వ సూత్రాల అమలు కోసం పోరాటం చేస్తున్న వారిగా అడ్డుకుంటామని హెచ్చరించారు.

మాజీ టీపీసీసీ అధ్యక్షులు, మాజీ మంత్రి పాల్వాల లక్ష్మయ్య జన్మదినం సందర్భంగా ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు ఎస్.పి.క్రాంతికుమార్, అభిషేక్‌రెడ్డి, రావుల శ్రీకాంత్, ఇతర నాయకులు. నవతెలంగాణ-ఘూల్‌పేట్

పుల్లమ్మ దాదితో అమరులైన 40 మంది సీకర్మీఎఫ్ వీర జవాన్‌లకు చుడీ బజార్ మాదిగ బంధు మిత్ర సంఘం అధ్వర్యంలో నివాలి అర్పిస్తున్న సంఘం నాయకులు వెంకటేష్, బాల్కుకుండ్, నాగరాజు, అబిల్ కుమార్, శ్రీకాంత్, ధనరాజ్, సుమన్ కుమార్, తదితరులు. నవతెలంగాణ-ఘూల్‌పేట్

శ్రీ సంత్ సేవాలాల్ కృషి ఎనలేనిది

- సీపీఐ(ఎం) సౌత్ జిల్లా కార్యదర్శి ఎండీ.అబ్బాస్

నవతెలంగాణ-ఘూల్‌పేట్

గిరిజనుల అభివృద్ధి బాటలో నడిపించడానికి ఎన్నో ఉత్తేజిత కార్యక్రమాలు చేసిన మహోన్నత వ్యక్తి సేవాలాల్ అని కొనియాడారు. వారి బాటలో ఇప్పుడున్న గిరిజనులు నడవాలని గిరిజనులను, గోరుమాటలను కోరారు. ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలపై గిరిజనులందరూ బక్కమత్యంతో సమస్యల పరిష్కారానికి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, పోడు భూముల సమస్యలు, రిజర్వేషన్ల పై ఉద్యమాలు చేసి హక్కులు సాధించుకోవాలని గిరిజన ప్రజలను పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం డివిజన్ కార్యదర్శి బీమా నాయక్, సీపీఐ(ఎం) పార్టీ నాయకులు శత్రు నాయక్, బిజ్జు నాయక్, ఎస్ కిషన్, శేఖర్, లోక నాయక్, పవన్, రాజు, బద్రు చాంది, ముత్యాలు, జుమాని చైతన్య, శాంతి తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల అభివృద్ధి బాటలో నడిపించడానికి ఎన్నో ఉత్తేజిత కార్యక్రమాలు చేసిన మహోన్నత వ్యక్తి సేవాలాల్ అని

రిటైర్డ్ కాంట్రాక్టు కార్మికులకు నిమ్స్‌లో ఉచిత వైద్యం అందించాలి

నవతెలంగాణ-జంజాగిరిహిల్స్

రిటైర్డ్ అయిన కాంట్రాక్టు కార్మికులకు నిమ్స్‌లో ఉచిత వైద్యం అందించాలని నిమ్స్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) డిమాండ్ చేసింది. బుధవారం హాస్పిటల్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ నిమ్స్ కాంట్రాక్ట్ కార్మికులను సీగోయార్ీ ప్రకారం రెగ్యులరైజ్ చేయాలన్నారు. లేబర్ డిపార్టుమెంట్‌లో జరిగిన ఒప్పందం ప్రకారం రూ.2100 వెంటనే పెంచాలన్నారు. 2019 ఏప్రిల్ నుంచి పెరిగిన పీడీఏ పాయింట్లను వెంటనే అమలు చేయాలనీ, ప్రతి కార్మికునికి 18 ఈఎల్, 12 సీఎల్, 12 పండగ జాతీయ సెలవులు ఇవ్వాలి కోరారు. రిటైర్డ్ అయిన కార్మికులకు చట్ట ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలన్నారు. చనిపోయిన కార్మికుల దహన సంస్కారాలకు రూ.10 వేల ఆర్థిక సహకారం చేయాలనీ, 2019 ఏప్రిల్ నుంచి పెరిగిన పీడీఏ పాయింట్ల ఏరియర్స్ డబ్బులు వెంటనే ఇవ్వాలని కోరారు. ప్రతి కార్మికునికి రెండు జతల డ్రెస్సులు, షూస్ కుట్టుగూలీ, ప్రతి మహిళా కార్మికురాలికి రెండు జతల చీరలు, జాకెట్స్, యాప్రాన్లు, షూస్, కుట్టుగూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిమ్స్ హాస్పిటల్‌కు పర్మనెంట్ డైరెక్టర్‌ను నియమించాలనీ, నిమ్స్ కాంట్రాక్ట్ కార్మికుల వేతన ఒప్పందం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ ఎం.వెంకటేష్, జనరల్ సెక్రెటరీ ఈ.నరసింహ, శ్రీనివాస్, వెంకటేష్, దేవిడ్, ప్రవీణ్, ఉర్మిళ, రాధిక, మాధవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పార్కుల సుందరీకరణకు కృషి : ఎమ్మెల్యే కాలేరు

నవతెలంగాణ-అంబర్‌పేట

పార్కులను నూతన అంగళాలతో సుందరీకరణకు కృషి చేస్తానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. బుధవారం గోల్నాక డివిజన్ పరిధిలోని తులసినగర్ కాలనీలో పరిధిలోని నూతనంగా రూ.33 లక్షలతో చేపట్టనున్న తులసి నగర్ పార్కు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబర్‌పేట నియోజకవర్గంలోని అన్ని పార్కులను దశల వారీగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండే విధంగా పార్కుల్లో సుందరీకరణ పనులు, అభివృద్ధి పనులు చేపడుతున్నామనీ, అందులో భాగంగా పార్కుల్లో వృద్ధులు, మహిళలు కూర్చునేందుకు బెంచీలు, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం, పార్కు చుట్టూ ప్రహరీ గోడ నిర్మించడం, ట్రిల్స్, పెయింటింగ్ వేయడం, వివిధ రకాల మొక్కలు నాటడం, పార్కు ముందు భాగంలో ఆర్చ్ నిర్మాణం వంటి అనేక పనులు చేపడుతున్నామని తెలిపారు. తులసి నగర్ కాలనీ పార్కులో చేపట్టనున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలనీ, నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర దర్యాప్తు సంస్థలను ఆయుధాలుగా వాడుకుంటున్న మోడీ

నవతెలంగాణ-హిమాయత్ నగర్

దేశంలో బావ ప్రకటనా స్వేచ్ఛ, స్వతంత్ర మీడియా తళ్ల స్వరాలను వేధించడానికి, భయపెట్టడానికి, ఆజీవిత యదానికి ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర దర్యాప్త సంస్థలను ఆయుధాలుగా వాడుకుంటున్నారని ఆఫ్ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆరోపించారు. గుజరాత్ అల్లర్లపై బీబీసీ డాక్యుమెంటరీ ప్రసారం చేసిన కొన్ని వారాల వ్యవధిలో జరిగిన ఐటీ దాడులు ప్రతీకారానికి నిదర్శనంగా నిలుస్తుందని కేసులు కనిపిస్తోందని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బీబీసీ మీడియా సంస్థపై ఐటీ దాడులను తీవ్రంగా ఖండించారు. పన్ను ఎగవేత ఆరోపణలపై న్యూఢిల్లీ, ముంబైలోని బీబీసీ కార్యాలయాలపై భారత ఆదాయపు పన్ను అధికారులు దాడులు చేయడం దారుణమన్నారు. అంతర్జాతీయ మీడియా సంస్థలలో ఐటీ దాడులు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఉన్న భారతదేశం భ్రాతిని, ప్రతిష్ఠను దెబ్బ తీశాయన్నారు. రాజ్యాంగంలో పొందు పరచబడిన వాక్ స్వాతంత్రం, ప్రాథమిక సిద్ధాంతాలను బలహీనపరిచే ప్రయత్నాలు చేస్తే ఉరుకునేది లేదని, బీబీసీకి ఆమ్ ఆద్మీ సంఘీభావంగా నిలుస్తుందని తెలిపారు. మీడియాపై దాడులకు కేంద్ర దర్యాప్త సంస్థలను ఉపయోగించుకుంటూ ప్రజాస్వామ్యం మనుగడ సాగించిందని, దీన్ని ప్రజలు తీవ్రంగా ప్రతిఘటిస్తారని ఆయన హెచ్చరించారు.

అపోలో మెడికల్ కాలేజీలో 'పుట్టుకతో వచ్చే గుండె లోపాల అవగాహనా దినోత్సవం'

నవతెలంగాణ-జూబ్లిహిల్స్

అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ హాస్పిటల్ (ఎఐఎమ్ఎస్ఆర్, అపోలో మెడికల్ కాలేజీ ఎదాదిలోనే పుట్టుకతోనే వచ్చే గుండె లోపాలు గల 150 పీడియాట్రిక్ కార్డియాక్ ప్రొసీజర్లు, సర్జరీలను నిర్వహించిన, అద్భుతమైన మైలురాయిని 2023 ఫిబ్రవరి 14న 'వరల్డ్ కంజెనిటల్ హార్ట్ డిసీజ్ డే' - పుట్టుకతో వచ్చే గుండె లోపాల అవగాహనా ప్రపంచ దినోత్సవంను పురస్కరించుకుని జరుపుకున్నది. కంజెనిటల్ హార్ట్ డిసీజ్ (సిహెచ్‌డి) అనేది పుట్టుకతో వచ్చే చాలా సాధారణ లోపం. ప్రతి 100 మంది శిశువులలో ఒక శిశువు దీని ద్వారా ప్రభావితం అవుతారు. పుట్టుకతోనే వచ్చే గుండె లోపాలు (సిహెచ్‌డి)లలో 25శాతం వరకు శిశువు జీవితంలోని మొదటి సంవత్సరంలోనే శస్త్రచికిత్స లేదా ప్రక్రియ అవసరం అవుతుంది. సీహెచ్‌డీ ఉన్న పిల్లలలో 90శాతం కంటే ఎక్కువ మంది యుక్తవయస్సు వచ్చే వరకు జీవిస్తున్నారు. ఈ భారీ మైలురాయిని సాధించడంలో పాలుపంచుకున్న అపోలో మెడికల్ కాలేజ్ పీడియాట్రిక్ నిపుణులు ఖుంరం సభ్యులైన పీడియాట్రిక్స్ విభాగాధిపతి డాక్టర్ శ్రీ కృష్ణ, పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్, డాక్టర్ అమోల్ గుప్తా, పీడియాట్రిక్ అనస్థటిస్ట్, ఇంటెన్సివిస్ట్ డాక్టర్ మీనా ట్రెహన్, పీడియాట్రిక్ కార్డియోథొరాసిక్ అండ్ వాస్కులర్ సర్జన్, డాక్టర్ సునీల్ కుమార్ స్రైన్‌లను ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ రీజనల్ సీఈఓ వై.సుబ్రహ్మణ్యం సత్కరించారు. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా, ఆరికెర గ్రామంకు చెందిన పీడియాట్రిక్ ఐసియూ నుంచి డిశ్చార్జ్ అయిన 150వ శిశువు అయిన 2 సంవత్సరాల 8 నెలల బాలుడు, మాస్టర్ కురువ మనీశ్ తల్లి దండులకు కురువ (శ్రీ రాములు, ఉమా దేవిలను కూడా ఈ సందర్భంగా సత్కరించారు. ఈ మగశిశువు పుట్టినప్పుడే నాలుగు గుండె లోపాలతో ఒక ఆరుచెన వరిస్థితితో బాధపడుతున్నాడు. ఫాలోట్ లోపాల టెట్రాలాజీ కారణంగా తక్కువ ఆక్సిజన్ కరిగిన రక్తం గుండె నుండి మిగిలిన శరీరంలోని అవయవాలకు ప్రవహిస్తుంది. మహిళ తన గర్భధారణ సమయంలో రుబెల్లా (జర్మన్ మీజిల్స్) వంటి వైరల్ అనారోగ్యంకు గురికావడం, మాత సంబంధీకులలో మద్యపానం లేదా కుటుంబ చరిత్ర కలిగి ఉండడం వంటి వి ఇంకుక దారిలో ప్రమాద కారకాలు. క్లిష్టమైన బసిలో నిర్వహించడం ద్వారా - టెట్రాలజీ ఆఫ్ ఫాలోట్ యొక్క పూర్తి మరమ్మతు ద్వారా చికిత్సను అందించగా, శిశువు కోలుకోగా హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ చేశారు.

మహనీయుల బాటే నేటి యువతకు స్ఫూర్తి

- ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్
- అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ

నవతెలంగాణ-అడిక్‌మెట్

మహనీయుల బాటే నేటి యువతకు స్ఫూర్తి అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. బుధవారం ముషీరాబాద్ నియోజకవర్గంలోని కవాడిగూడ డివిజన్ ముగ్గు బస్తీలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కరిపాక్ కృష్ణ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఎమ్మెల్యే స్థానిక కార్పొరేటర్ రచన శ్రీ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల సాధనకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. మహనీయులు నడిచిన బాటలో నడుస్తూ దేశ సమగ్రతను కాపాడాలని యువతకు పిలుపునిచ్చారు. అలాంటి మహనీయుల విగ్రహాలు ప్రతి వీధిలో నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ వల్లాల శ్యామ్ యాదవ్, వల్లాల శ్రీనివాస్ యాదవ్, రామచందర్, ప్రవీణ్ గౌడ్, రోటరీ కాలనీ యాదగిరి, హనుమాన్ ఆలయ చైర్మన్ రాజశేఖర్ గౌడ్, శ్రీకర, ప్రభాకర్, వల్లాల రవి యాదవ్, రమేష్, జమాలుద్దీన్, లక్ష్మీ గణపతి దేవస్థానం చైర్మన్ ముచ్చకుర్తి ప్రభాకర్, భీష్మపతి, రాజు, అరుణ్, లక్ష్మణ్, విశ్వనాథ్, రాజు, శివ, కార్తీక్, శంకర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తూరలో అంబర్‌పేటలో బీజేపీ ఖాళీ

నవతెలంగాణ-అంబర్‌పేట

తూరలో అంబర్‌పేట నియోజకవర్గంలో బీజేపీ పూర్తిగా ఖాళీ అవుతుందని బీఆర్ఎస్ లీడర్ బి.నర్సింగ్ యాదవ్ అన్నారు. ఈ మేరకు గోల్నాకలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు. కనీసం ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదన్నారు. ప్రజలు సీఎం కేసీఆర్‌ని విమర్శించడమే ఆయన పనైం అన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా గెలిపించిన కనీసం కార్పొరేటర్లను ఏనాడూ పట్టించుకోలేదన్నారు. డెవలప్‌మెంట్ కూడా చేసిన దాఖలు లేవన్నారు.

రాజ్‌భవన్‌లోని ప్రభుత్వ హైస్కూల్‌లో బేగంపేట్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసీపీ జి.శంకర్‌రాజు విద్యార్థులకు రోడ్డు భద్రతపొపాటు ట్రాఫిక్ నిబంధనలపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో 400మంది విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-సిటీబ్యూరో

సంత్ సేవాలాల్ మహారాజు జయంతి



నవతెలంగాణ-జూబ్లిహిల్స్

జూబ్లిహిల్స్ నియోజకవర్గంలో ఎసిఎఆర్ హిల్స్‌లో సంత్ సేవాలాల్ మహారాజ్ టెంపుల్ వద్ద, బంజారా సోదరులు, సోదరీమణులు ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహారాజా జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జూబ్లిహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, యూసుఫ్‌గూడ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి వడేల్ ఫ్లాగ్ని వెంవర్‌లో హాజరై నిర్వహించారు. అనంతరం బంజారా నాయకులు ఎమ్మెల్యేను, కార్పొరేటర్‌ను శాలువాలతో సత్కరించారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు, బంజారానాయకులు భారీగా పాల్గొన్నారు. బంజారానాయకులు, మహిళలు, బోరబండ నుంచి మోతీనగర్ మీదుగా ఎస్సిఆర్ హిల్స్ టెంపుల్ వరకు, సుమారు 1000 మంది ఆటపాటలతో డ్యాన్సులతో భారీ ర్యాలీ నిర్వహించి, సంత సేవాలాల్ మహారాజ్ చిత్రపటాన్ని ఊరేగింపుగా తీసుకొని వచ్చారు.

ఓయూ : శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ సేవలు మరువలేనివని నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్ రెడ్డి అన్నారు. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 284 వ జయంతి సందర్భంగా తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ కార్మిక విభాగం ఆధ్వర్యంలో మోతె శోభన్ రెడ్డితో కలిసి మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



బుధవారం సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి సందర్భంగా జుబ్లీ బాగ్ నుంచి బంజారాహిల్స్‌లోని బంజారా భవన్ వరకు భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాదమని శ్రీశైలం యాదవ్, బీజేపీ హైదరాబాద్ నగర కమిటీ సభ్యులు అంతారం శాంతి కుమార్, నాయకులు హరీష్ యాదవ్, విక్రమ్ యాదవ్, ఉమేష్, ఈదులకంటి రాజేష్, అల్లం సంగీత, సునీత, గణేష్, నీలం రతన్ కుమార్, అల్లం ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ఫ్రీ మెగా మెడికల్ హెల్త్ క్యాంపు పాడిగింపు

నవతెలంగాణ-ఘూల్‌పేట్

డాక్టర్ విజారత్ రసూల్ ఖాన్ ఫ్రీ మెగా మెడికల్ అండ్ హెల్త్ క్యాంపు గడువును పొడిగించినట్లు ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సారిబ్ రసూల్ ఖాన్ తెలిపారు. గత నెల 30వ తేదీన ప్రారంభమైన ఈ క్యాంపు ఫిబ్రవరి 15తో ముగియనున్నది. రోగుల తాకిడిని దృష్టిలో ఉంచుకుని క్యాంపు వ్యవధిని మార్చి 2వ తేదీ వరకు పొడిగించినట్లు ఆయన ఈ సందర్భంగా మీడియాకు తెలిపారు. అనుభవజ్ఞులైన డాక్టర్ల పర్యవేక్షణలో వైద్యసేవలు, ఖరీదైన వైద్య రక్త పరీక్షలన్నీ ఉచితంగా చేసి మందులు ఉచితంగా అందిస్తున్నామని ఆయన తెలిపారు. ఇన్ పేషెంట్ రోగులకు, వారి సహాయకులకు ఉచిత భోజనం, రవాణా సౌకర్యం కల్పించామని చెప్పారు. హాస్పిటల్లో 24 గంటల ఎమర్జెన్సీ వైద్య సేవలు, ట్రామా, ఐసీయూ, ఖైద్ బ్యాంకుసేవలన్నీ ఉచితంగానే అందిస్తున్నామని చెప్పారు.

మద్యం మత్తులో యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-ముషీరాబాద్

మద్యం మత్తులో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ జహంగీర్ యాదవ్ వివరాల ప్రకారం రాంనగర్‌కు చెందిన శ్రీకాంత్ అనే యువకుడు టిఫిన్ సెంటర్లలో వంట మాస్టర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇదే క్రమంలో మద్యానికి బానిసై నిత్యం భార్యతో గొడవపడి మంగళవారం రాత్రి ఇంట్లో ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

జియాగూడ కుర్చీల గోడౌన్‌లో భారీ అగ్నిప్రమాదం

- ఒక్కసారిగా ఎగసి పడిన మంటలు
- మూసి ఉండటంతో తప్పిన ప్రాణ నష్టం
- దాదాపు రూ.50 లక్షలకు పైగా నష్టం
- ఘటనా స్థలాన్ని సందర్శించిన గోషామహల్ ఏసీపీ సతీష్ కుమార్

నవతెలంగాణ-ఘూల్‌పేట్

జియాగుడ దుర్గానగర్ కుర్చీల గోడౌన్‌లో ప్రమాదవసత్తు భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. కుర్చీల్లో తయారీకి వాడే ముడి సరుకులు స్పంజ్, ఉడ్, రెక్సిన్, వంటివి ఉండటంతో ఒక్కసారిగా మంటలు ఎగిసి పడ్డాయి. మంటలు పెద్ద ఎత్తున పొగలు ఎగిసివడటంతో స్థానిక ప్రజలు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. దుర్గానగర్ మూసి పరిషత్ ప్రాంతాలు పొగతో కప్పు పడ్డాయి. ఫైర్ ఇంజన్ ఆలస్యంతో ప్రయత్నించారు. మంటలు ఆదుపు కాకపోవడంతో 12 ఫైర్ ఇంజన్లు 10 వాటర్ ట్యాంకుల సహకారంతో సిబ్బంది నాలుగు గంటల పాటు శ్రమించి మంటలు ఆదుపులోనికి తీసుకొచ్చారు. గో డౌన్ మూసి ఉండటంతో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు. గోషామహల్ ఏసీపీ సతీష్ కుమార్, ఫైర్ జిల్లా డీసీపీ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక సర్కిల్ 14 డిప్యూటీ కమిషనర్, జలమండలి అధికారులు ఘటనా స్థలాన్ని సందర్శించారు. అదే ప్రాంతానికి చెందిన ధన కుమార్ జెన్ 30 ఏండ్లుగా ఈ వ్యాపారం కొనసాగిస్తున్నాడు. కరోనా పరిస్థితిలో రెండు నెలలుగా మూతపడింది. మెటీరియల్ అవసరాన్ని బట్టి తెరిచి తీసుకుని మూసివేసేవారు. ప్రస్తుతం మూసి ఉండగానే ఈ అగ్నిప్రమాదం సంభవించింది. సుమారు రూ.50 లక్షల పైగా ఆస్తి నష్టం వాటిలినట్లు వారు పేర్కొన్నారు. నమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఫైర్ సిబ్బందితో కలిసి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్త చేస్తున్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

సీజన్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆగాపుర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉమేరా సాధ్రిన తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ రెండు మూడు రోజులుగా ఎండ తీవ్రత పెరిగిందన్నారు. బయటికి వెళ్లే ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. చిన్న పిల్లల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. డ్రిపడ్రేషన్ గురవుతారనీ, ఓఆర్ఎస్, జింక్ తీసుకోవాలని సూచించారు. తమ హాస్పిటల్ పరిధిలోని రోగులకు రక్త పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందిస్తున్నామన్నారు. గర్భిణులు, బాలింతలు పౌష్టిక ఆహారం తీసుకోవాలని కోరారు. పాలు, పండ్లు, ఆకుకూరలు తీసుకోవాలన్నారు. జ్వరము, దగ్గు, ఆస్తమా లాంటి సమస్యలు ఎదురైతే వెంటనే వైద్యుని సంప్రదించాలని తెలిపారు. బీపీ, షుగర్ రోగులకు మందులు అందిస్తున్నామన్నారు. చిన్నపిల్లలు చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. బయట దొరికే తినుబండారాలకు ప్రజలు దూరంగా ఉండాలని సూచించారు. తమ హాస్పిటల్ పరిధిలోని ప్రజలకు ఉచిత కంటి వైద్యం అందిస్తూ అవసరమయ్యే వారికి మందులు, కంటి అద్దాలను అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ స్కూల్లో విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించామన్నారు. యోగ లాంటివి నేర్పిస్తున్నామన్నారు.

సేవాలాల్ స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలి

విద్యార్థులు, అధ్యాపకులు శ్రీ సేవా లాల్ స్ఫూర్తితో ఎంచుకున్న రంగాల్లో ముందుకు పోవాలని ఓయూ రిజిస్ట్రార్ ప్రొ.పి.లక్ష్మి నారాయణ కోరారు. ఓయూలో బుధవారం ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ ప్రొ.బి.మంగ నాయక్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతిని నిర్వహించారు. వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్థిక కమిషనర్ శంకర్ నాయక్, గౌరవ అతిథులుగా ఓయూ రిజిస్ట్రర్ లక్ష్మి నారాయణ, ఓఎస్‌డీ, రెక్కా నాయక్, యాటీడీ డీన్ ప్రొ. మల్లేశం, ఓయూ ఇన్‌స్పెక్టర్ ఎల్.రమేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ నిజాం సుగర్ అండ్ కేం కమిషన్ అండ్ ఎండీ నిజాం సుగర్ లిమిటెడ్ డైరెక్టర్ మాలోత్ భద్రు నాయక్, పొలిటికల్ సైన్స్ డిపార్ట్‌మెంట్ హెడ్ ప్రొ.చంద్రు నాయక్, ఉస్మానియా యూనివర్సిటీ బీసీ సెల్ డైరెక్టర్ చలువ వెంకటేశ్వర్లు, అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కొండ నాగేశ్వర్, మైనార్టీ సెల్ డైరెక్టర్ సయ్యద్ అజీమ్ ఉనిసా బేగం, ఎంబీఏ, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.శ్రీరాములు, పిజిఆర్‌డిసి డీప్యూటీ డైరెక్టర్ ప్రొ.ఆశీకే, ఇతర ప్రొఫెసర్స్ పాల్గొన్నారు.

హిమాయత్ నగర్ : బంజారా, లంబాడాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ దేశాల గర్వించదగ్గ గొప్ప ఆధ్యాత్మికవేత్త, సంఘ సేవకులు అని సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు గొంటి కుమార్ చౌదరి అన్నారు.

సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ జోసెఫ్ బెంటోన్ హౌవేల్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

అమెరికా ప్రవినిధి బృందం తెలంగాణ సైకాలజిస్టుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మోతుకూరి రాంచందర్, అసోసియేషన్ నాయకులు శ్రీహంజా, డాక్టర్ ఆర్ణి నక్కేన, డాక్టర్ సామెల్ రెడ్డి, మనోజ్ తదితరులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రూపొందించిన నూతన సంవత్సరం 2023 డైరీని ప్రతినిధి బృందానికి అసోసియేషన్ అధ్యక్షులు మోతుకూరి రాంచందర్ అందజేశారు.

మెట్రో రెసిడెన్సీ దశాబ్ది ఉత్సవం

నవతెలంగ

నవతెలంగాణ 2
కుత్బుల్లాపూర్
గురువారం 16 ఫిబ్రవరి 2023

విశ్వకర్మ జాతికే వన్నె తెచ్చిన దరువు అంజన్న

నవతెలంగాణ-కూకట్‌పల్లి

విశ్వబ్రాహ్మణ మను మయ సంఘం జగద్గిరిగుట్ట వారితో సత్యారం, విశ్వకర్మ జాతిలో పుట్టిన కవి గాయకుడు దరువు అంజన్న తెలంగాణ ఉద్యమంలో చేసిన విరోచిత త్యాగానికి బిజద్గతం గుర్తించి తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో "నంది అవార్డు" పొందడం. మాస్టర్ జీ ఫౌండేషన్ వారిచే "జానపద కళానిధి" బిరుదు తీసుకోవడం విశ్వకర్మ జాతికే గర్వకారణం అని కొనియాడారు. విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం జగద్గిరిగుట్ట వారు, స్థానిక పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ పంచాక్షరి స్వామి గుడిలో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పీసెంటెంట్ హన్మంతాచారి, శ్రీనివాస్, బ్రహ్మానందం చారి, కృష్ణచారి, శ్రీకాంత్ చారి, కృష్ణమాచారి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సంఘాల ఐక్యతతో కాలనీల అభివృద్ధి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలోని ఎంఎన్ రెడ్డి నగర్ ఫేస్ - 1 కు చెందిన వెల్ఫేర్ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే కేపీ వివేకానందని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఐకమత్యంగా ఉంటూ ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో పీసెంటెంట్ సంపత్ గౌడ్, రవీందర్, భిక్షపతి, విజయ్, బాపిరెడ్డి, రామ్మోహన్, శివశర్మ, శ్రీనివాస్, చంద్రశేఖర్, సత్యారాం, రమేష్, వీరాచారి, మునీశ్వర్, రమేష, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

బస్సులను తగలబెట్టింది డ్రైవరే..

నవతెలంగాణ-కూకట్‌పల్లి

తన వద్ద పని చేస్తున్న డ్రైవర్ డ్యూటీకి వెళ్లమంటే వెళ్లడానికి నిరాకరించినందుకు యజమాని కొట్టడం వల్ల బస్సును తగులబెట్టినట్లుగా భారతి ట్రావెల్స్ డ్రైవర్ వీరబాబు ఒప్పుకున్నారు. కాగా ఈ నెల 12వ తేదిన భారతి ట్రావెల్స్ బస్సులు తగులబడిపోయిన ఘటన తెలిసిందే. బస్సులు తగలబడిపోవడంతో భారతి ట్రావెల్స్ యజమాని కృష్ణ రెడ్డి కేసు పెట్టడంతో దర్యాప్తు చేపట్టిన పోలీసులకు, అక్కడ ఉన్న సీసీ కెమెరాల్లో రికార్డ్ అయిన వుటేజ్ ఆధారంగా బస్సులను తగులబెట్టిన డ్రైవర్ ను గుర్తించి, అదుపులోకి తీసుకుని కూకట్ వల్లి పోలీస్ స్టేషన్‌లో వివరాలను ఏసీపీ చంద్రశేఖర్ వెల్లడించారు. 13 బస్సులతో భారతి ట్రావెల్స్ నిర్వహిస్తున్న కృష్ణారెడ్డి, గ్యారేజ్, పార్కింగ్ స్థలం ఐడిఎల్ చెరువు సమీపంలో ఉండగా, రెండు నెలలుగా తన వద్ద డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న వీరబాబును ఈ నెల 12 వ తేదీన డ్యూటీకి వెళ్లాలని యజమాని కృష్ణారెడ్డికి చెప్పారు. ఈ రోజు తనకు డ్యూటీ లేదని నిరాకరించడంతో డ్యూటీకి వెళ్లకపోవడంతో ఆగ్రహంతో ఉన్న యజమాని కృష్ణారెడ్డి, అతని అన్న కొడుకు యశ్వంత్ రెడ్డి వీరబాబును కొట్టిన మట్టలతో, ప్యాన్ బెల్ట్‌తో కొట్టడంతో వీరబాబు పారిపోయాడు. సాయంత్రం మద్యం సేవించి జైజవాన్ లోని పెట్రోల్ బంక్‌లో, రెండు లీటర్ల పెట్రోల్ తీసుకుని రాత్రి సమయంలో గ్యారేజ్‌లోని ఒక్క బస్సును తగులబెట్టడంతో పక్కనే ఉన్న మిగతా రెండు బస్సులు తగలబడ్డాయి. తగులబెట్టిన అనంతరం కృష్ణ జిల్లాలోని తన స్వగ్రామం పారిపోవడంతో అక్కడ ఉదుపులోకి తీసుకుని రిమాండ్ కి తరలించారు. డ్రైవరును కొట్టినందుకు యజమాని కృష్ణ రెడ్డి పై కేసు నమోదు చేసినట్లు ఏసీపీ చంద్రశేఖర్ తెలిపారు. ఈ సమావేశంలో కూకట్‌పల్లి సీఐ నర్సింగ్ రావు, ఎస్సై రామకృష్ణ ఉన్నారు.

ధర్మభిక్షం గౌడ్ పోరాటం నేటి తరానికి స్ఫూర్తి దాయకం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

స్వతంత్ర పోరాట యోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ పార్లమెంటు, శాసనసభ సభ్యుడు ధర్మ భిక్షం పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ఆయన సేవలు చిరస్మరణీయమని కుత్బుల్లాపూర్ మండల సీపీఐ కార్యదర్శి ఈ.ఉమా మహేష్ అన్నారు. బుధవారం కామ్రేడ్ ధర్మభిక్షం 101 వ జయంతి సందర్భంగా జగద్గిరిగుట్ట డివిజన్ మక్తమ్ నగర్ సీపీఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు చివరి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం శాఖ కార్యదర్శి సుధాకర్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. మండల కార్యదర్శి ఉమా మహేష్, సహాయ కార్యదర్శి దుర్గప్ప ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో వందేమాతరం ఉద్యమాన్ని చేసిన వీరుడని, స్వతంత్ర పోరాటంలో అరెస్టు అయి జైలుకు వెళ్లి అక్కడి నుంచి తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించి సాయుధ పోరాటాన్ని చేసిన మహనీయుడని కొనియాడారు. విద్యార్థుల కోసం ధర్మ భిక్షం హాస్టల్ స్థాపించి బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఓసీ, పేద విద్యార్థులకు విద్యను కల్పించడం వల్ల ధర్మభిక్షం అని పేరు వచ్చిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో రెండు వందల మందికి పైగా పోటీచేస్తే ప్రజలు ధర్మభిక్షంకే ఓటు వేసి గెల్పించారనీ, అది వారి గొప్ప తనానికి నిదర్శనమనీ, కుటుంబం వల్ల ఎక్కడ ప్రజా సేవకు దూరం అవుతానో అని కుటుంబాన్ని వదిలి నిత్యం ప్రజల కోసమే పని చేశారని గుర్తు చేశారు. రాష్ట్రంలో గౌడులకు కల్లు గీత కార్మికుల కోసం సహకార సంఘాలు ఏర్పాటు కోసం, తాటి వనాల పెంపకం కోసం, ప్రమాదానికి గురైతే ప్రభుత్వం నుంచి ఎక్స్‌గ్రేషియా లాంటి వత్తడాలు లేకుండా పోరాడి విజయం సాధించిన చరిత ధర్మభిక్షందని అన్నారు. నేడు పార్టీలకు అతీతంగా అన్ని పార్టీలలో ఉన్న గౌడన్నలు ధర్మభిక్షంను స్మరించుకుంటూని చెబ్తారు. అలంటి వ్యక్తి కమ్యూనిస్టుగా చివరి వరకు ఉంటూ కమ్యూనిస్టులకు దిశానిర్దేశం చేసారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ సమాఖ్య మండల కార్యదర్శి ఉజ్జిని హైమావతి, సత్యవతి, ఏఎవైఫ్ అధ్యక్షురు సంతోష్, సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు సదానంద్, కృష్ణ ఏఐవైఫ్ కార్యదర్శి శివ, ఆధ్యక్షుడు వరుణ్, నరేంద్రచారి, చంద్రయ్య, ఇమామ్, సాయి, యాదగిరి, సందీప్, సాయిలు, నవీన్ పాల్గొన్నారు.

శ్రీ శ్రీ శ్రీ దాసాంజనేయ, మల్లికార్జున స్వామి ప్రథమ వార్షికోత్సవానికి రండి

నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని భొరంచేట్ ఇందిరమ్మ కాలనీలో ఈ నెల 21న నిర్వహించనున్న శ్రీ శ్రీ శ్రీ దాసాంజనేయ , మల్లికార్జున స్వామి వారి ప్రథమ వార్షికోత్సవం జాతరకు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొనాలని బుధవారం స్థానిక కౌన్సిలరు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి ఉత్సవాల్లో పాల్గొనాలని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు ఆహ్వానం

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని నూరారం మార్కెట్లో గల శివాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలకు కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని ఉత్సవాల్లో పాల్గొనాలని కోరుతూ ఆహ్వాన పత్రికను ఆలయ కమిటీ సభ్యులు చందు, డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

కైసర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలకు నీటి సరఫరాను పునరుద్ధరించండి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

గాజులరామరం డివిజన్ కైసర్ నగర్ ప్రభుత్వ పాఠశాలకు నీటి సరఫరాను గతేడాది ఆగస్టు నెల నుంచి ఆపేశారని, అప్పటి నుంచి విద్యార్థులు నీళ్ల లేక అనేక అవస్థలు పడుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం అన్యాయమని గాజుల రామారం ఏఎవైఫ్ మండల కార్యదర్శి శివ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వెంటనే నీటి సరఫరాను కొనసాగించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏ ఐ ఎస్ ఎఫ్) ఆధ్వర్యంలో బుధవారం వాటర్ వర్క్స్ డివిజనల్ మేనేజర్ కు వినతిపత్రం అందజేశారు. గతంలో సమస్యపై పలుసార్లు చెప్పిన పట్టించుకోలేదని, అనేక సార్లు మీడియా మాధ్యమంలో వచ్చినప్పటికి పట్టించుకోకపోవడం దారుణమని, అధికారులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడంపట్ల నార్లు. ఇప్పటికైనా సమస్యను పరిష్కరించాలని లేని పక్షంలో విద్యార్థులతో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. డివిజనల్ మేనేజర్ స్పందిస్తూ రెండు, మూడు రోజుల్లో నీటిని పంపిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎవైఫ్ మండల అధ్యక్షురు వరుణ్, మునీశ్, సందీప్, శివ, సాయిలు, నవీన్, పూర్ణ, హర్ష, ఆనంద్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

హిందూ శ్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

హైదరనగర్ బస్తీలోని హిందూ శ్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేయాలని సీపీఐ(ఎం) కూకట్‌పల్లి మండల కార్యదర్శి ఎం.శంకర్ అన్నారు. మంగళవారం కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ మమతను సీపీఐ(ఎం) నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ శ్మశాన వాటికలో అంతర్గత రోడ్లు, బై పోల్ స్తంభాలు, విద్యుత్ లైట్లు, స్నానాల గదులు, శ్మశాన వాటిక చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని, బర్నింగ్ షెడ్స్ రెండు, సిమెంట్ బల్లలు ఏర్పాటు చేసి వైకుంఠధామం వాహనాలు రెండు ఏర్పాటు చేయాలని కోరారు. దీంతో స్పందించిన జోనల్ కమిషనర్ మమత హిందూ శ్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బి.శ్రీను, డి.మహేష్ గౌడ్, సాదా మహేష్, అశోక్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మాపూర్ మల్లికార్జున యాదవ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-శామీర్‌పేట

మూడు చింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలో బుధవారం మల్లికార్జున యాదవ సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా అప్పాల సతీష్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా గుండెబోయిన శ్రీశైలం యాదవ్, కార్యవర్గ సభ్యులు కామాటి రాజు యాదవ్, గుండెబోయిన నాగరాజు యాదవ్, క్రిష్ణ యాదవ్, జి.నర్సింలు యాదవ్, జి.సుజాత యాదవ్‌ను ఎన్నుకోగా, వీరిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు అప్పాల సతీష్ యాదవ్ మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉండి సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కుల పెద్దలు సత్తయ్య యాదవ్, శ్రీశైలం యాదవ్, అప్పాల మల్లేష్ యాదవ్, గుండెబోయిన కాడయ్య యాదవ్, మల్లేష్ యాదవ్, కామాటి మస్తాన్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

స్నాక్స్ పంపిణీ కార్యక్రమం ప్రారంభం

నవతెలంగాణ-శామీర్ పేట

ఇష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని డీఈఓ విజయ కుమారి విద్యార్థులకు సూచించారు. ములిపారిలి కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం జిల్లా విద్యాశాఖాధికారిని విజయకుమారి సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం వేళ స్నాక్స్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పదో తరగతిలో ఏ విధంగా ఉత్తీర్ణత సాధించలో సలహాలు, సూచనల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వసంత కుమారి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

కేశవరం గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

నవతెలంగాణ-శామీర్‌పేట

కేశవరం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని సర్పంచ్ ఉదుతల జ్యోతి బలరాం గౌడ్ అన్నారు. మూడు చింతపల్లి మండలంలోని కేశవరం గ్రామంలో బుధవారం సర్పంచ్ ఉదుతల జ్యోతి బలరాం గౌడ్ సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి సహకారంతో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి నిధులు రూ.5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి పూనుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పి ప్రవీన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

బంజారాలకు మార్గదర్శి సంత్ సేవాలాల్ మహారాజ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని జగద్గిరిగుట్ట, సూరారం శివాలయం నగర్, తెలుగు తల్లి నగరంలో ఏర్పాటు చేసిన బంజారాల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో బుధవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బంజారాలకు మార్గదర్శి సంత్ సేవాలాల్ మహారాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ల అధ్యక్షులు సీనియర్ నాయకులు, బంజారా సమాజ్ వారుపాల్గొన్నారు

దుండిగల్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ దుండిగల్ తాండా1, తండా2 లో బుధవారం శ్రీశ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీఫెర్ క్రిష్ణ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శంకర్ నాయక్, 27వ వార్డు అధ్యక్షులు అమర్ సింగ్, బావాలాల్ మహారాజ్, నాయకులు రవీందర్ నాయక్, భీమ్ సింగ్ నాయక్, ఆకుల ప్రభాకర్ గుప్త, మోహన్ నాయక్, హనుమంత్ నాయక్, రెడ్యానాయక్ పాల్గొన్నారు.

బాలానగర్ : మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని శోభన కాలనీ కూరగాయల మార్కెట్‌లో సేవాలాల్ బంజార సేవా సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షులు పి.పాండు నాయక్, సంఘం సభ్యుల అధ్యక్షతన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 482 వ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ముఖ్య అతిథిగులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పెద్దలు కె.రాములు, సురేందర్ నాయుడు, సాయి, బంజారా సంఘం సభ్యులు దాస్ నాయక్, గోవింద్ నాయక్, గోపాల్ నాయక్, పాండు నాయక్, మోహన్ దాస్ నాయక్, జాను నాయక్, శంకర్ నాయక్, రాజు నాయక్, హరి లాల్ సొంలాల్, చందు నాయక్, తిరుపతి, దుద్యా నాయక్ పాల్గొన్నారు.

శామీర్‌పే : లాంబడల ఆరాధ్యదైవం సంత శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి సందర్భంగా బుధవారం మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్ తండాలో గుగులోత్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ సింగం ఆంజనేయులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వైద్యనాథ్, వార్డు సభ్యులు బాల్‌సీ, గ్రామ పీఆర్‌ఎస్ అధ్యక్షులు రాథోడ్ గోపాల్, మాజీ ఎంపిటిసి సక్రి లక్ష్మణ్ నాయక్, యువ నాయకుడు క్యాతం మధు కృష్ణ, నాయకులు బండి జగన్నాథం, వీరాలాల్ నాయక్, సికిందర్ నాయక్, సింగం నర్సింగరావు, రమ్ము నాయక్, సుమన్ నాయక్, తండా యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ శాసనమండలి వివిగా నియమితులైన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు, ప్రజలు, మహిళలు శంభీపూర్‌లోని ఎమ్మెల్సీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.
నవతెలంగాణ-దుండిగల్

PUBLIC NOTICE

రాష్ట్ర స్థాయి పర్యావరణ ప్రభావ అంచనా అథారిటీ (SEIAA) MOEFCC ద్వారా పర్యావరణ అనుమతి లభించిన గంగోత్రి మెటల్ పరిశ్రమకు తెలంగాణ రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలంలోని భాక్షపల్లి గ్రామంలో ఎస్వై నెం. 144లో ఉన్న మెటల్ క్వారీ మరియు 2.00 హెక్టార్ల రాయి తవ్వకాని తెలియజేయడానికి ఈ నోటీసు. EIA నోటిఫికేషన్ నెం.1533 ఆఫ్ 2006 ప్రకారం. ఇష్టటి వరకు దాని సవరణలు. పర్యావరణ అనుమతి కాపీ parivesh.nic.in వెబ్‌సైట్‌లలో అందుబాటులో ఉంది

Panala Srinivas
Counsel for the Petitioner
Plot No.225,Road NO.12, Gunrock Enclave-Secunderabad-50009

PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited L.B.Nagar Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business Sri. Velishala Srinivasa Chary, S/m V.Venkateshwarlu, approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e. All that the piece and parcel of the Plot No.14, admeasuring 138 Sq.yards or 115.39 Sq.mtrs, in Survey No.413/E, Situated at Torrur Village, Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District, under Turkayanjal Municipality and Bounded as follows:-
NORTH : Agril Land of S.Ram Reddy, SOUTH : Plot No.13, EAST : Road Leading From Toorur to Munganoor, WEST : Plot No. 15
towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our dint will proceed with the transaction.

S.SRINIVAS RAO
A.SUPRIYA
Advocates
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad - 500 039 Cell : 9948104019

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, సూర్యాపేట వారి
O.S NO. 25 OF 2016

మధ్యన:
భాటి తుమ్మ, తండ్రి భాటి వెంకటేశ్వరరావు, వయస్సు: 5 సంలు, వృత్తి: విద్యార్థిని మైనర్ కాబట్టి, తమె పితృద్రష్ట (ప్రాపిదిపుల్/ రిప్రజెంటెడ్ బిహిన్‌ద్వారా.) భాటి నాగశ్రీవి భర్త: వెంకటేశ్వరరావు, వయస్సు: 27 సంలు వృత్తి: గృహిణి, నివాసం తంగిళ్ల గూడెం, మం: మిర్యాలగూడ, జిల్లా: నల్గొండ, తెలంగాణ. .....వాది

మరియు

భాటి రామకృష్ణ, తండ్రి: ధర్మయ్య, వయస్సు: 41 సంలు, వృత్తి: ప్రైవేటు ఉద్యోగి, నివాసం: H No 13-1-173/7, స్నేహపురి కాలనీ, సాయిబాబా గుడి ఎదురుగా, మోతి నగర్, హైదరాబాద్. .....ప్రతివాది

నోటీసు

పైన తెలిపిన కేసులో మీ హాజరు కోరకు వాయిదా తేది: 27-2-2023 పై కోర్టునందు కలదు, ఆ లోపు మీరు పై కోర్టు నందు ఉదయం 10-30 గంటల తరువరకు హాజరు కాని యెడల కేసు పరోక్షముగా తీర్మానించబడును.

(కోర్టు వారి ఆనుమతితో)
ఇట్లు
నాయిని రాంమనోహర్ రావు,
నాయిని అనిత,
జి. జ్యోతి,
అడ్వకేట్స్, సూర్యాపేట

మహారాష్ట్ర ఔంగాబాద్ జిల్లా జడ్జి వారి కోర్టులో, ఒంగోలు, ప్రకాశంజిల్లా.

పిటిషనర్:
అనుమేని సుబ్బారావు. ... పిటిషనర్
మరియు
అనుమేని సుధారాణి @ బుజ్జిమ్మ భర్త : సుబ్బారావు,బోర్ నెంబర్ 76/24, రాజీవ్ గృహకల్పలు, నిజాంపేట పోస్ట్, కుత్బుల్లాపూర్, మేడ్చల్, మల్కాజ్ గిరి, హైదరాబాద్.
... రెస్పాండెంట్

పిటిషనర్ మీపై పిలవకుండ కోర్టులో పై కోర్టులో పిటిషన్ దాఖలు చేసి ఉన్నారు, రెస్పాండెంట్ అయిన మీకు పిటిషన్ నోటీసు జారీ నిమిత్తం తేది 11.03.2023 న రాండా అయి ఉన్నది. పై తేదిన మీరు ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పై కోర్టులో హాజరై మీ అక్షేపణలను తెలుపవలసినదిగా లేదా కానీ యెడల మీ పరోక్షంగా కేసు తీర్మానించరు జరుగుతుందని తెలియజేయడమైనది అయినది.

// కోర్టు వారి ఆనుమతి మేరకు//
నగరికంటి శ్రీనివాసరావు
అడ్వకేట్, ఒంగోలు
ప్రకాశం జిల్లా

మహారాష్ట్ర ఔరంగాబాద్ జిల్లా కోర్టులో అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి వారి కోర్టు నందు
ఓ.యస్. నెం. 151/2022

పిటీషనర్ :
మరియు
1) శ్రీమతి మన్నేపల్లి (మైనర్)
2) మన్నేపల్లి ప్రసాద్
3) మన్నేపల్లి విష్ణు
.....ప్రతివాదులు

1) శ్రీమతి మన్నేపల్లి (మైనర్), తల్లి - తదుపరి వరదరాదారు, వయస్సు: 30 సం.లు, వృత్తి: గృహిణి
2) మన్నేపల్లి ప్రసాద్, తండ్రి - లేటు, వరదరాదారు, వయస్సు: 30 సం.లు, వృత్తి: ప్రైవేటు ఉద్యోగి
3) మన్నేపల్లి విష్ణు, తాత - లేటు మన్నేపల్లి రమణ, తండ్రి - లేటు మన్నేపల్లి [illegible], వయస్సు: 57 సం.లు, వృత్తి: [illegible] నివాసం: ప్లాట్ నెం. 310, వి-సైట్, నాగార్జున [illegible] మేడిపల్లి, ఘట్‌కేసర్ [illegible] రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.

పై మీపై ప్రైవేటు దావా దాఖలు చేసినందున, దావాపై మీకు సమన్లు జారీ చేయడమైనది అట్టాడిపోతున్నారని, కనీసం దోమల మందు కొట్టాలనే ఇంకిత జ్ఞానం ఈ ప్రభుత్వానికి జీహెచ్ ఎంసీ లేదన్నారు. అధికారులకే వచ్చి 8 ఏండ్లు దాటుతున్నా చేదరకు ఒక్క రేషన్ కార్డ్ ఇవ్వని పాపాన పోలేదన్నారు. వృద్ధులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు వచ్చే పెన్షన్ మాట అటుంచితే ఉన్న పెన్షన్ లే ఊడగొట్టారని ఎద్దేవా చేశారు. వచ్చే ఆసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో విజిత్ వర్మ వెలగా శ్రీనివాస్, నవీన్ గౌడ్, మనోహర్, శేషయ్య, సైదమ్మ, సుధారు, రాము, ప్రసాద్, రత్న కుమార్, తప్పు రమ్ము, కష్ణం రాజు, నాగరాజు, బ్రహ్మయ్య, శ్రీనివాస్ రెడ్డి, బాలరాజ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్ఎన్‌రెడ్డి నగర్ నూతన సంక్షేమ సంఘం ఎన్నిక

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలోని ఎంఎన్ రెడ్డి నగర్ ఫేస్ - 1 లో నూతనంగా జరిగిన సంక్షేమ సంఘం ఎన్నికలలో రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన సంపత్ రెడ్డి, సంక్షేమ సంఘం కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన కాలనీ అభివృద్ధికి కృషి చేస్తూ కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కరించి విధంగా కృషి చేద్దామని తెలియజేసిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత సింహారెడ్డి.

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలి



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ఎన్నికలు వస్తే ఉచిత హామీల జల్లులు కురిపించే బీఆర్ఎస్ నాయకులు ఎన్నికలు అయ్యాక ఎటు మాయం అవుతారో అర్థం కాదు అని శేరిలింగంపల్లి బీజేపీ కంటోన్మెంట్ ఎమ్మెల్యే గజ్జల యోగానంద్ అన్నారు. హైదరనగర్‌లోని కృష్ణవేణి కానీని, ప్రశాంతి నగర్, శ్రీ రామ్ నగర్ కాలనీల్లో శక్తి కేంద్ర ఇన్‌చార్జి బాలక్రిష్ణ బూత్ (పెసిడెంట్ కావాలి వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ఆయన బుధవారం పాద యాత్ర నిర్వహించి సమస్యలను ఆడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీహెచ్ ఎంసీ ఎన్నికల సమయంలో ఉచిత మంచి నీరు ఇస్తాం అని ప్రగల్భాలు పలికిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఉచిత నీరు అటు ఉంచితే అసలు నీళ్ళు రాని పరిస్థితి తీసుకువచ్చారన్నారు. ఒక పోట అధిక నీటి సరఫరా వల్ల నీళ్ళ వదా అయ్యి రోడ్ల పై పారుతుంటే మరో వైపు అసలు నీళ్ళే రావడం లేదన్నారు. డ్రైనేజ్ జ్లాక్ అవ్వడం వల్ల మురుగు నీరు రోడ్ల పై పారి తాగునీటి తో కలిసి కలుషితంగా తయారౌతున్నాయనీ, ఆ నీటిని తాగి ఎంత

కమ్యూనిస్టు యోధుడు ధర్మభిక్షం

నవతెలంగాణ-జవహర్ నగర్

కమ్యూనిస్టు యోధుడు ధర్మభిక్షం అని, భూమికోసం, భుక్తికోసం, సాయుధ రైతాంగ పోరాటంలో మనలోని కృషి చేసిన ధర్మభిక్షం నేటి తరానికి ఆదర్శప్రాయుడని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎస్ బాలమల్లేష్ అన్నారు. ధర్మభిక్షం జయంతిని పురస్కరించుకొని బుధవారం కార్పొరేషన్ లో సీపీఐ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. బాలమల్లేష్ మాట్లాడుతూ దేశంలో ఆర్థిక పోరాటాలు, సామాజిక పోరాటాల జమిలిగా జరిగినప్పుడే అట్టడుగు ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. పేద విద్యార్థుల కోసం హాస్టల్స్ నిర్వహించి చదువులు చెప్పించాడని కొనియాడారు. ధర్మభిక్షం ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్, యాదగిరి, సుధారు, ఎల్లయ్య, మల్లిక, ఆశోక్, నాగేష్, సాయిల తదితరులు పాల్గొన్నారు.

జవహర్‌నగర్‌కు రూ.25 కోట్లు మంజూరు

నవతెలంగాణ-జవహర్‌నగర్

తెలంగాణ ప్రభుత్వం జవహర్ నగర్ కు రూ. 25కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా మేయర్ కావ్య మాట్లాడుతూ ఉద్యమ నాయకుడే ముఖ్యమంత్రి కావడం తెలంగాణ ప్రజల అదృష్టమన్నారు. ఫూర్తిగా పేద ప్రజలే నివసించే జవహర్ నగర్ కార్పొరేషన్‌లో అభివృద్ధి పనుల కోసం మంత్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్, బటీ శాఖ మంత్రి కేటీఆర్‌కు విన్నవించినట్లు తెలిపారు. ప్రభుత్వం వెంటనే రూ. 25 కోట్లు మంజూరు చేయడంపై జవహర్ నగర్ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ముఖ్యమంత్రి కేసీఆర్ మనసున్న మహారాజని పేర్కొన్నారు.

కీసరగుట్టలో నేటి నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

- జాతరలో 1000 మంది పంచాయతీ సిబ్బంది 1200 మంది పోలీస్ సిబ్బంది
- భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తి : ఆలయ చైర్మెన్ తటాకం రమేష్ శర్మ

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో నేటి నుంచి జాతర బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి .ఆరురోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు.నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 5 లక్షల మంది భక్తులు విచ్చేసే అవకాశం ఉండటంతో భక్తుల సౌకర్యార్థం జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేప ట్టారు. భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు నాలుగులైన్ల క్యూలైన్ విధానాన్ని ఏర్పాటు చేశారు. వారు ఎండలో ఉండకుండా క్యూలైన్ ,ఆలయ గోపురం ఎదురుగా చలువ పందిళ్ల వేశారు. కీసర గుట్ట జాతరలో పంచాయతీ ,జీహెచ్ఎంసి పారిశుధ్య సిబ్బంది మూడు షిఫ్టుల వారిగా 24 గంటల పాటు 1000 మంది కార్మికులు విధు లు నిర్వాహించనున్నారు.వాహనాల పార్కింగ్ సదుపాయాల కోసం గురుకుల పాఠశాల వెనుక ,ముందు ఖాళీ స్థలాన్ని కేటాయించారు. వీఐపీల వాహనాలను జిల్లా పరిషత్ వేదపాఠశాల వరకు అనుమ తిస్తారు. జాతర జరిగే ప్రాంతంలో ప్రజలకు తాగునీటిని సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేశారు.విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా 24 గంటల పాటు విద్యుత్ ఉండేలా వనులు పర్యవేక్షిస్తున్నారు. కీసరగుట్ట జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి భద్రతను ఏర్పాటు చేశా రు. జాతర పరిసరా ప్రాంతమంతా సీసీ కెమెరాలను ఏర్పా టు చేశారు. 1200 మంది పోలీసులు జాతరలో బందోబస్తులో పాల్గొంటున్నారు.

విష్ణుశ్వరపూజతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం...

కీసరగుట్ట జాతర బ్రహోత్సవాల్లో మొదటి రోజు విష్ణుశ్వర పూజ ,వుణ్యవాచనము ,పంచగవ్య స్థాపన ,రుత్విక్ వరణము ,యాగశాల ప్రవేశ ,ఋఙుద పూజ కార్యక్రమాలను వేదపండితులు ఘనంగా నిర్వాహించనున్నారు .

భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తి

కీసరగుట్ట జాతర విజయవంతం చేయడానికి అందరూ సహకరిస్తున్నారు. కీసరగుట్ట ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటి కప్పుడు జాగ్రత్తలు తీసుకుంటున్నాం. భక్తుల కోసం ప్రసాదాలు ,మంచినీరు , మరుగు దొడ్లు ,క్యూలైన్లు ,చలువపందిళ్లు ఏర్పాటు చేయడం జరిగింది.

- ఆలయ చైర్మెన్ తటాకం రమేష్ శర్మ

కీసరగుట్ట జాతరకు సర్వం సిద్ధం

కీసరగుట్ట జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం సర్వం సిద్ధం చేశాం.స్వామివారి దర్శనం చేసు కునే సామాన్య భక్తులకు తాగిరి నాలుగు లైన్ల క్యూలైన్‌లు ఏర్పాటు చేయడం జరిగింది. జాతరలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసు నిఘాను ఏర్పాటు చేశాం. ఆయిల పరిసర ప్రాంతంలో పారిశుద్ధ్య వనుల నిమిత్తం కార్మికులను షిఫ్టుల వారిగా విధులు ఏర్పాటు చేస్తున్నాం. పార్కింగ్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నాము. అధికారుల సహకారంతో జాతరను విజయవంతం చేస్తాం

- మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్

ట్రాన్స్‌పోర్టు వాహనాలపై ఆర్టీఏ నజర్

- త్రైమాసిక పన్ను చెల్లించని వాహనాలపై ప్రత్యేక డ్రైవ్
- స్వచ్ఛందంగా చెల్లిస్తే పెనాల్టీలో 50శాతం రాయితీ
- లేకుంటే 200శాతం పెనాల్టీ తప్పదు : జేడీఎస్ పాండురంగ నాయక్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా త్రైమాసిక పన్నులు చెల్లించకుండా తిరుగుతున్న ట్రాన్స్‌పోర్టు వాహ నాలపై రవాణాశాఖ దృష్టిసారించింది. ప్రభుత్వానికి పన్నులు ఎగ్గొట్టి యత్నిస్తున్న రోడ్లపైకి వస్తున్న వాహన యాజమానులకు చెక్‌పెట్టేందుకు ప్రత్యేక డ్రైవ్‌కు శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో క్వార్టర్ ట్యాక్స్ చెల్లించకుండా తిరుగుతున్న వాహనాలకు విధించే ఫైన్‌లో 50శాతం రాయితీ కల్పిస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, లేనిపక్షంలో ప్రస్తుతం జరుగుతున్న డ్రైవ్‌లో పట్టుబడితే 200శాతం పెనాల్టీ కట్టాల్సి వస్తుందని హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిష నర్(జేటీసీ) జె.సాంబ రంగనాయక్ ట్రాన్స్‌పోర్టు వాహనా దారులను హెచ్చరించారు. హైదరాబాద్ జిల్లాలోని అయిదు ఆర్టీఏ కార్యాలయ పరిధిలో 9 త్రైమాసికాలుగా సుమారు 16,814 వాహనాలు త్రైమాసిక పన్నులు చెల్లించడంలేదు. సదరు వాహనాలను నుంచి రవాణాశాఖ క్వార్టర్ ట్యాక్స్ రూపంలో రూ.12.37 కోట్లు, పెనాల్టీ నుంచి రూ.5.31 కోట్లు రావాల్సి ఉందన్నా.. మొత్తం 17.68 కోట్లు బకాయిలు రావాలి. వీటిలో కాంట్రాక్ట్ క్యారేజ్(49) వాహనాలు నుంచి ట్యాక్స్ రూపంలో రూ.94.61లక్షలు.. పెనాల్టీలు రూ. 41లక్షలు ఉందన్నా.. ప్రయివేటు సర్వీసెస్ వెహికల్స్(20) నుంచి పన్ను, పెనాల్టీ కలిపి రూ.13 లక్షలు, మాక్సీ క్యాబ్స్‌లు(719) నుంచి పన్ను రూపంలో రూ.1.78కోట్లు, ఫైన్ రూ. 74లక్షలుగా ఉంది. అలాగే గూడ్స్ వెహికల్స్(14,974) నుంచి త్రైమాసిక పన్ను రూ.9.88కోట్లు, ఫైన్ రూ.3.88 కోట్లు రావాలి. అలాగే 368 ట్రూక్లర్ ట్రైలర్స్ నుంచి క్వార్టర్ ట్యాక్స్ రూపంలో రూ.12 లక్షలు, ఫైన్ రూపంలో రూ.5 లక్షలు రావాల్సి ఉందన్నా.. మరో 682 ఇతర వాహనాల ద్వారా రూ 39 లక్షలు ట్యాక్స్ రూపంలో, పెనాల్టీ రూపంలో రూ. 17 లక్షలు రావాల్సి ఉంది. కరోనా నేపథ్యంలో వాహనదారులు ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వం రెండు త్రైమాసికాలకు సంబంధించిన పన్నులు కూడా రద్దు చేసిన విషయం తెలిసిందే. కాబట్టి జిప్పట్టెకా త్రైమాసిక పన్నులు చెల్లించాల్సిన సదరు వాహనదారులు స్పందించి ముందుకొచ్చి ట్యాక్స్, పెనాల్టీలు చెల్లించి నట్టయితే వారికి విధించిన ఫైన్‌లో 50శాతం రాయితీ లభిస్తుందన్నారు. లేకుంటే ప్రస్తుతం జరుగుతున్న ప్రత్యేక డ్రైవ్‌లో పట్టుబడితే సదరు వాహనాలు సీజ్ చేయడమే కాకుండా 200శాతం పన్ను సైతం వసూలు చేస్తారు. ఈ పెనాల్టీని తగ్గించడానికి చట్టప్రకారం అవకాశం కూడా లేదని జేడీసీ పాండు రంగనాయక్ తెలిపారు. సదరు వాహనదారులు ప్రభుత్వం, రవాణాశాఖ కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నమీపంలోని ఈ-సేవా, మీ-సేవా కార్యాలయాల్లో వెంటనే ట్యాక్స్‌లు, పెనాల్టీలు చెల్లించాలని తెలిపారు.

రంగారెడ్డిలో జిల్లా రవాణాశాఖ అధికారి ఎం. ప్రవీణ్ రావు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో త్రైమాసిక పన్నులు చెల్లించకుండా తిరుగుతున్న 41 వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. జిల్లాలోని కొన్ని కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సులు, లారీలు, మ్యాక్సీ క్యాబ్‌లు, కంపెనీల బస్సులు, ట్రాలీలు మొదలగు వాహన యాజమానులు వెంటనే తమ వాహనాలపై ఉన్న బకాయిలను నమీపంలోని ఈ సేవ, మీ సేవ కేంద్రాల ద్వారా చెల్లించాలని ఆయన సూచించారు.

మనువాదం వద్దు.. భారత రాజ్యాంగాన్ని రక్షించాలి

నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మనువాదాన్ని తిరస్కరించాలని కోరుతూ ధర్నా కార్యక్రమం బుధవారం నిర్వహించారు. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరి రావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఈసీఐఎల్ రిటైర్డ్ ఏఓఎం నాగయ్య అన్నారు. మాటా ,డుతూ.. మనువాద ఫలితంగా దేశం ఎంతో వెనకబడిం దని, అటువంటి మనువాదాన్ని సనాతన రాజ్యాంగం అంటూ అదే రాజ్యాంగం నేటికీ కావాలని కుతంత్రాలు చేస్తున్నటువంటి దానికి వ్యతిరేకంగా భారతీయులందరూ గట్టిగా నిలబడాలని కోరారు. స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు శ్రీమన్నారాయణ మాట్లాడుతూ నేటికీ మనువాదులు ప్రజలలో వైశాల్యాలు కలిగిస్తున్నారని దానికి కేంద్ర పాలకులు వత్తాసు పలికి రాజ్యాంగాన్ని తూట్లు పొడిచే ప్రయత్నం చేస్తున్నా రన్నారు. ప్రముఖ ప్రజాతంత్ర నాయకులు కోమటి రవి మాట్లాడుతూ మనుధర్మం ఒక అధర్మమని దానిని ఏనాడో అంబేద్కర్ గారు కాల్చివేశారని గుర్తు చేశారు. ప్రముఖ ఎక్స్ మీడియా వ్యవస్థాపకులు సిహెచ్ నాగేశ్వరావు మాట్లాడుతూ మను సంస్కృతి అత్యంత హేయమైన సంస్కృతి అన్నారు. పాత సనాతన మనువాదాన్ని పెకిలించి తీసుకురావాలని ప్రయత్నిస్తున్న మతోన్మాదులను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం భారత రాజ్యాంగం పీఠికను ప్రతిజ్ఞగా అందరి చేత చేయించారు. అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జి శివరామక్క , ఆంఎస్‌ఎఫ్ ప్రసాద్ , దుర్గయ్య రామలయ్య, వెంకటి తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులను ఏకతాటిపైకి తీసుకువచ్చిన మహనీయుడు సద్గురు సేవాలాల్

- ప్రజా గాయకుడు గద్దర్

నవతెలంగాణ- నేరేడ్ మెట్

గిరిజన బిడ్డల ఆరాధ దైవం, గిరిజనులను ఏకతాటిపై తీసుకువచ్చిన మహనీయుడు శ్రీ సద్గురు సేవాలాల్ అని ప్రజా యుద్ధనౌక, గాయకుడు గద్దర్ కొనియాడారు. కనాజి గూడలో లేబర్ అడ్డా వద్ద బుధవారం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన గద్దర్ మాట్లాడుతూ గిరిజనులు అందరూ ఐకమత్యంగా ఉండి, తమ హక్కుల సాధన కొరకు పోరాడి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సరితా అనిల్ కిషోర్, ఎస్ఐ అంబేకర్ గౌడ్, నిర్వాహకులు గోపాల్ నాయక్ సంపత్, అనిల్, రాజు నాయక్, రవి నాయక్, మున్య నాయక్, బలరాం నాయక్, తిరుపతి నాయక్, బాలు నాయక్, హరియా, హరి, స్థానిక నాయకులు సంతోష్, ప్రభాకర్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

జవహర్‌నగర్ సీఐగా సీతారాం

నవతెలంగాణ-జవహర్‌నగర్

జవహర్‌నగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గా సీతారాం బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ కౌంటర్ ఇంటిలిజెన్స్ కు బదిలీ అయ్యారు. సరూర్ నగర్‌లో పనిచేస్తున్న ఇన్‌స్పెక్టర్ సీతారాం జవహర్ నగర్‌కు వచ్చారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. స్పేషన్‌కు వచ్చే ప్రజలకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అదానీ కుంభకోణాలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలి

నవతెలంగాణ-కాప్రా

అదానీ కుంభకోణాలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయడానికి ప్రధాని నరేంద్రమోడీకి భయమెందుకని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్. బోస్ అన్నారు. సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్‌లోని ఎస్‌బీఐ బ్యాంక్ ముందు ఫ్లకార్డులు చేతబూని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అదానీ ఆర్థిక సామ్రాజ్యం గాలిబుడగ లాంటిదని, అది అవినీతి పునాదులపైన నిర్మించిన సామ్రాజ్యమని వివరిస్తూ చారు. మోడీ కనుసన్నలలోనే ఎల్‌ఐసి నుంచి రూ. 80 వేల కోట్లు, ఎస్‌బీఐ నుంచి రూ. 25 వేల కోట్ల పెట్టుబడులు అదానీ కంపెనీలలో పెట్టారని ఆరోపించారు. అదానీ కంపెనీల కుంభకోణాలను వెలికితీయాలని ప్రతిపక్షాలు, వామపక్ష పార్టీలు డిమాండ్ చేస్తుంటే, ప్రధాని ప్రతిపక్షాల మీదకు ఎదురుదాడికి పూనుకుంటున్నారని అన్నారు. పేద లకు ఇచ్చే సబ్సిడీలను క్రమేపి తగ్గిస్తున్నారని, ఆహార మీద రూ. 1 లక్ష కోట్లు తగ్గించారన్నారు.పేదవాడిని కొట్టి కార్పొరేట్ సంస్థలకు పెడుతున్నారని మండిపడ్డారు. అదానీ కుంభకో ణాలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీని ఏర్పాటుచేసి విచారణ చే యాలని, దేశ ప్రజల సంపదను యథేచ్ఛగా కాజేస్తున్న అదా నీ ఆస్తులను జాతీయం చేయాలని, ఆదే విధంగా అరెస్ట్ చేసి, జైల్లో పెట్టాలని డిమాండ్ చేశారు. ఏ ఐజెఎఫ్ మేధుల్ జిల్లా అధ్యక్షుడు సత్య ప్రసాద్, ఏఐ ఎస్ఎఫ్ మేధుల్ జిల్లా ఉపాధ్యక్షుడు సతీష్ కుమార్, సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు ప్రసాద్, నర్సింహ్, సుధాకర్, రవి, జోషి, కిరణ్, రమణి పాల్గొన్నారు.

కంటోన్మెంట్ సమస్యలపై చర్చించిన రవికుమార్

నవతెలంగాణ కంటోన్మెంట్



రామన్న గుంట చెరువు సమస్యను పరిష్కరిం చాలని ఈ విషయంపై పార్టీ పరంగా ఆందోళన కార్యక్ర మాలు చేపట్టే ఆవశ్యకత ఉందని వైయస్సార్‌టీపీ కంటోన్మెంట్ కన్వీనర్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన జీహెచ్ఎంసి గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ సమస్య లను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు. రామన్న గుంట చెరువు ఆక్రమాలకు కట్టాల గురవుతుందని, అభివద్ధి చేసే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం గానీ కేంద్ర ప్రభుత్వం గానీ ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేద న్నారు. అనంతరం కంటోన్మెంట్‌లోని పలు సమస్య లతో పాటు రామన్న గుంట చెరువు అభివద్ధి పనులు చేసేందుకు పూర్తిస్థాయి కమిటీలు ఏర్పాటు విషయ ంపై కూడా ఆయన ప్రస్తావించారు. రవికుమార్‌తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కమిటీలు ఏర్పాటు

నవతెలంగాణ -నాచారం

రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనారిటీల సంక్షేమం కోసం తెలంగాణ అంబేద్కర్ సంఘం ఏర్పాటు చేసినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏర్పుల శ్రీహరి తెలిపారు. నాచారం అంబేద్కర్ నగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులుగా బొల్లంపల్లి షెడిక్ నియమితుడు ఉత్తరులు జారీ చేశారు. తరలోనే అన్ని జిల్లా కమిటీలను ఏర్పాటు చేసి సంఘం బలోపేతానికి కషి చేస్తామని వెల్లడించారు. అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లి సంఘ అభివద్ధికి కషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హేమంత్, నాగరాజు యాదవ్, సురేష్, స్వామి, ఆశోక్, గోపి, రాకేష్, కుమార్, సంజీవయ్య పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **Valakati. Veeresham** H.NO 11-45 **Sanjay** Gandhi Nagar Shapur Nagar Hyd 55 T.S. CHANGE MY NAME **Vijaya kumar valakati** S/o **Janardhan**

IN THE COURT OF HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II AT: HYDERABAD. S.A. No. 399 OF 2019

BETWEEN:
Sri. G. Shivaiah ... Petitioner/Applicant
And
Oriental Bank of Commerce & Another ... Respondents/Respondents

To : RESPONDENT-2
M/s Fides Chemicals,
Rep. by its Proprietor Sri. D. Sridhar, Aged About 45 years, Occ : Business, R/o H.no – 1-4-96/5, Street No.8, Habsiguda, Hyderabad-500007.

It is informed to you, that my client above named applicant filed the above SA 399 of 2019 before the Hon'ble Debt's Recovery Tribunal – II, Hyderabad against you and the same was posted for 29.03.2023 and the Hon'ble Tribunal directed to serve the notice to you. This is for your information and notice for your appearance. If you do not appear on that day i.e 29.03.2023 at 11:00 A.M the matter will be decided on merits.

Hence this Notice
T.SRIDHAR REDDY
ADVOCATE
Flat No.301, SRIJA HOMES, , Advocates Meerpet, Hyderabad.097. sridhar1858@gmail.com
Cell: 9948434342/8074073826

IN THE COURT OF THE HON'BLE X ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURT : AT SECUNDERABAD A.S.No. 08 of 2023

Between:-
Smt.Teela Anitha Vittal and 4 others .....Appellants
And
The Sub-Registrar, SRO Vallabhnagar
R.R.District and another .....Respondents

To
All Concerned
(Respondent No.2)

Please take notice that the Appellants herein filed the above Appeal before the above said Court aggrieved by Judgment & Decree Dt 03-01-2023 in O.S.No.106 of 2022 passed by the Hon'ble I Junior Civil Judge, City Civil Court at Secunderabad, and the said case stands posted to 29-03-2023. If you fail to appear before the Hon'ble XII Additional Chief Judge, City Civil Court, Secunderabad, the matter will be decided in your absence.

// By the Order of the Court //
L.SRINIVAS PATEL
Advocate
Ofice at 8-1-110/111, Shivajinagar Secunderabad-500 003 (Mobile No.9866648637)

PUBLIC NOTICE

I, **Thella Shyam Surendra Reddy, S/o. Thella Anki Reddy,** Age: 41 years R/o. H.No.2-4-681, Plot No.27, Road No.10A, New Nagole Colony, Hyderabad-68, Cell No. **8897900117,** I would like to inform general Public that I have misplaced my Original Link Document Sale deed Doc **No.3124 and 3125 of 22015 dated 3rd July 2015.** Registered at Joint Sub Registrar Narayankhad, If any founds it, Kindly contact No.8897900117.

M.Rami Reddy
Advocate

IN THE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: MALKAJGIRI A.S.No. 732 of 2021

Between:-
UNION BANK OF INDIA (Erstwhile Andhra Bank)
Having its branch at Notaji nagar, Hyderabad .....PLAINTIFF
AND
M/s. YOUTH STYLE MENS WEAR & OTHER .....Defendant No.1 & 2.

TO,
1. M/s YOUTH STYLE MENS WEAR
Represented by Its Proprietor,
Mr. Jilakara Mohan, S/o. Jilakara Pullana, Aged: 47 Years, Occ: Business
Plot No.173, Mahesh Nagar,
ECIL Post, Kapra, Medchal Malkajgiri
2. Mr. Jilakara Mohan, S/o. Jilakara Pullana
Aged: 47 Years, Occ: Business
Plot No. 173, Mahesh Nagar,
ECIL Post, Kapra, Medchal Malkajgiri

NOTICE TO THE DEFENDANTS NO.1-2
WHEREAS THE ABOVE NAMED PLAINTIFF HAS BEEN FILED A SUIT VIDE O.S NO.732/2021 UNDER SECTION 26 RMW UNDER ORDER VII RULE 1 TO 7 OF C.P.C, BEFORE HON'BLE COURT OF THE I ADDL JUNIOR CIVIL JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT MALKAJGIRI AGAINST YOU AND THE SAME IS POSTED FOR YOUR APPEARANCE ON 21-04-2023.
WHOEVER MAY BE CONCERNED TO THIS PETITION ARE HEREBY DIRECTED TO TAKE NOTICE AND APPEAR BEFORE THE HON'BLE COURT ON 21-04-2023 AT 10.30 A.M IN PERSON FAILING WHICH THE PETITION WILL BE HEARD AND DECIDED IN YOUR ABSENCE.

BY ORDER OF THE HON'BLE COURT
I ADDL JUNIOR CIVIL JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT MALKAJGIRI.
ADVOCATE FOR THE PLAINTIFF: G. DURGA PRASAD, M.B.A., B.L.I.R.P.M., Plot No.308, Street No.8-N, Bhavani Nagar, Kapra, ECIL Post, Hyderabad-500 062. CELL: 9849708498

IN THE COURT OF THE HON'BLE X ADDL. CHIEF JUDGE CUM MVACT: CITY CIVIL COURT, AT HYD'BAD. MVOP No. 1772 of 2022

Between:-
M.Santhosha & others .....Petitioners
AND
Masagoni Venkatesh Goud & others .....Respondents

NOTICE

To
Masagoni Venkatesh Goud
S/o.Mallesham, Aged Major, Occ: Driver of the Lorry R/o.Sanjaygandhi Nagar, Quthbullapur, Medchal District, T.S. .....Respondent No.1.

Please take notice that the petitioners herein filed the above MVOP against you before the above said court claiming compensation on account of death of Merugoju Ravinder who died in a road accident. The above said case is posted to 10-03-2023 for your appearance and counter if any.
Therefore, you are hereby requested to appear before the above said court on 10-03-2023 at 10.30 a.m. and file your counter if any either in person or through Advocate duly instructed, failing which the matter will be heard in your absence.

// BY ORDER OF THE COURT //
B.N.MADHUKER RAO
Advocate
Counsel for petitioners.
Cell : 9704433975.

PUBLIC NOTICE

The general public hereby informed that MEDICHERLA SRI KRISHNA SATYA SHARMA S/o. LATE. M.NARSIMHA MURTHY, aged about 36 years, Occupation: Employee, Resident of Plot No.11, Road No.3, Vivekanandanagar Colony, Kukatpally, Hyderabad., has approached the Shriram Finance Ltd., Himayathnagar Branch, Hyderabad., by put his documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned MEDICHERLA SRI KRISHNA SATYA SHARMA S/o LATE. M.NARSIMHA MURTHY, and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY
All that the House No.4-32-1569/2/55 & 56, On Plot Nos.55 & 56, with built up area of 200 Sit of ACC, Land admeasuring 284 Sq.Yds, in Sy.Nos.278 to 281 & 318, Situated Chakradhari Nagar, Kukatpally Village & Municipality, Balanagar Mandal, Ranga Reddy District., and bounded by: NORTH : 30'-0" Wide Road. SOUTH : House On Plot No.57, EAST : House On Plot Nos.29 & 30. WEST : 30'-0" Wide Road.

R.VENKATESHWAR RAO
Advocate
No. 5-3-29, Near Ramalayam Temple, Kukatpally, Hyderabad -72
Cell : 9391093566 / 8519998575
Email : Venkateshwarraoadv@gmail.com

బ్రహ్మోత్సవాలకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

- జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్
- కీసరగుట్ట జాతర ఏర్పాట్ల పరిశీలన
- అధికారులతో సమీక్షించిన కలెక్టర్

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

కీసర గుట్ట శ్రీరామలింగేశ్వరస్వామి జాతర బ్రహోత్సవాలకు జిల్లా అధికారులు ప్రతి ఒక్కరూ వారికి అప్పగించిన విధంగు బాధ్యతాయుతంగా నిర్వర్తించి ఉత్సవాల విజయవంతమయ్యేలా చూడాలని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లాలోని కీసరగుట్టలో మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 16వ తేదీ నుంచి 21వ తేదీ వరకు జరిగే బ్రహోత్సవాల నేపథ్యంలో కలెక్టర్ అమోయ్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సత్యనారాయణతో కలిసి వనులను పరిశీలించారు. జాతర ప్రారంభం కాకున్న నేపథ్యంలో ఇప్పటి వరకు వనులు ఏ స్థాయిలో ఉన్నాయి ఇంకా ఏమైనా వనులు పెండింగ్లో ఉన్నాయా అనే వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకొన్నారు. జాతరకు సంబంధించిన ఏమైనా పనులు ఇంకా ఉంటే వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కీసర గుట్టలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గహంలో జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, డీసీపీ జానకి, ఆలయ కమిటీ చైర్మెన్ తటకం రమేష్ శర్మ, కార్యనిర్వహణాధికారి (ఈవో) సుధాకర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి, రమణమూర్తి, ఆర్డీవో రవితో పాటు ఆయా శాఖల అధికారులతో జాతర ఏర్పాట్లపై సమీక్ష నమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీ (గురువారం) నుంచి 21వ తేదీ వరకు బ్రహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆయా శాఖల అధికారులకు అప్పగించిన వనులను పూర్తి స్థాయిలో బాధ్యతాయుతంగా చేసి జాతరను విజయవంతం చేయాలని ఆదేశించారు. జాతరకు ఈ యేడు పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఆయా శాఖలు సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేయాల్సిందిగా తెలిపారు. మహాశివరాత్రి జాతర రోజుల్లో

నవతెలంగాణ 4
ఎల్బీనగర్
గురువారం 16 ఫిబ్రవరి 2023

మద్యానికి బానిసై హెడ్ కానిస్టేబుల్ ఆత్మహత్య

నవతెలంగాణ-బోడుప్పల్

మద్యానికి బానిసై భార్యతో గొడవ పడి హెడ్ కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మేడిపల్లి ఏఓస్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. మేడిపల్లి ఎస్ఐ సంటిన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎంఎల్ఆర్ కాలనీలో నివాసం ఉంటున్న రాథోడ్ తారాసింగ్ (47) సీఆర్ హెడ్ క్వార్టర్స్ లో హెడ్ కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్నాడు. మద్యానికి బానిస కావడంతో తరుచూ దంపతుల మధ్య గొడవలు జరుగుతుండేవి. మంగళవారం మద్యం తాగే విషయంలో భార్యాభర్తల మధ్య మరోసారి గొడవ జరగడంతో భార్య వుట్టింటికి వెళ్లిపోయింది. తిరిగి బుధవారం ఇంటికి వచ్చి చూడగా తలుపులు మూసి ఉన్నాయి. ఎంతకూ తియ్యకపోవడంతో చుట్టుపక్కల వారితో కలిసి ఆమె తలుపులు బలవంతంగా తెరిచి చూడగా ఇంట్లోని సీలింగ్ ఫ్యాన్కు తారాసింగ్ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బ్లూ బకెట్‌ను ప్రారంభించిన కార్పొరేటర్లు

నవతెలంగాణ-చంపాపేట

కమలానగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బ్లూ బకెట్‌ను స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి, వి.యస్.రెడ్డి డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగోని లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు నిర్వహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారంగా శుభ్రత పాటిస్తూ శుభ్రమే లక్ష్యంగా మంచి రుచికరమైన భోజనం అందించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బందారి భాస్కర్, పాండల శ్రీను, కార్యకర్తలు, కమలా నగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

బంజారాల పక్షపాతి సీఎం కేసీఆర్

- సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో ముందుకు సాగాలి
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి
- సేవాలాల్ 284వ జయంతి ఉత్సవాలు

నవతెలంగాణ-బోడుప్పల్

దేశంలోని ఏ ప్రభుత్వం చేయని విధంగా బంజారాల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. బుధవారం సద్గురు సంత్ సేవాలాల్ 284వ జయంతి ఉత్సవాలు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్ర ప్రభుత్వం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోని తండాలను గ్రామ పంచాయితీలుగా మార్చి.. 'మా తాండాలో మా రాజ్యం' అనే గిరిజనుల చిరకాల ప్రజాస్వామిక ఆకాంక్షను నెరవేర్చి, గ్రామ పరిపాలనలో వారిని భాగస్వాములను చేశారన్నారు. అంతేకాకుండా.. ప్రతీ తండాలో నూతన గ్రామ పంచాయతీ ఒక్కో భవన నిర్మాణానికి రూ. 20 లక్షలు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ దిశగా గిరిజన సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందని మంత్రి స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ గిరిజన బిడ్డల ఉన్నత కోసం ఉద్యోగ, ఉపాధి, విద్య క్రీడలు తదితర రంగాల్లో అనేక కార్యక్రమాలను అమలు చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో గిరిజన విద్యార్థులు దేశానికి కీర్తి తెచ్చే దిశగా ఎదగడం సంతోషకరమన్నారు.గిరిజన విద్యార్థుల ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం 10 శాతం రిజర్వేషన్ పెంచిన ఘనత సీఎం కేసీఆర్ గారికే దక్కుతుందని అన్నారు. హైదరాబాద్ నగరం నడిబొడ్డున, అత్యంత ఖరీదైన ప్రాంతంలో సంత్ సేవాలాల్ మహారాజ్ పేరుతో బంజారా భవనాన్ని నిర్మించి గిరిజనుల ఆత్మగౌరవాన్ని సీఎం మరింత పెంచారని పేర్కొన్నారు.

మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... బంజారాల ఆరాధ్యదైవమే కాకుండా, సంఘసేవకులని కొనియాడారు. సామాన్యుగా వుట్టి అసామాన్యునిగా ఎలా ఎదగాలో ఆచరించి చూపిన మహానుభావుడు...మనిషి మనీషిగా ఎలా ఎదగాలో నేర్పిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆదర్శవంతమైన జీవితాన్ని అందరూ ఆచరించాలన్నారు. అనంతరం కార్పొరేటర్ సుభాష్ నాయక్ మేడిపల్లి మండల పరిధిలో "బంజారా భవన్" నిర్మించాలని మంత్రి మల్లారెడ్డిని అభ్యర్థించారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందిస్తూ త్వరలోని నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి, అర్డీఓ కమీషనర్ శంకర్ నాయక్ మున్సిపల్ కమీషనర్ డా. పి. రామకృష్ణ రావు, డిప్యూటి మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్,బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సబ్యులు,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగుర్తి రవి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత భద్రు నాయక్ వివిధ పార్టీల నాయకులు, మున్సిపల్, రెవెన్యూ అధికారులు, బంజారా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలను పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాథోడ్ సంతోష్

నవతెలంగాణ-ఉప్పల్

ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాథోడ్ సంతోష్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉప్పల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థుల కలిసి ఆందోళన నిర్వహించారు. అలాగే మండలాల వారిగా విద్యార్థి కారులను భర్తీ చేయాలనీ కోరుతూ ఉప్పల్ మండల విద్యాధికారి కారి ఖాళీ కుర్చీకి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ ఉప్పల్‌లో పాటుగా ఇతర ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సమస్యలు నెలకొన్నాయని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉప్పల్ ప్రభుత్వ పాఠశాలలో 900 మంది విద్యార్థులు చదువుకున్నారన్నారు. ఇంతమంది విద్యార్థిని విద్యార్థులకు 8 వాష్ రూమ్‌లు మాత్రమే ఉండడం సిగ్గుచేటన్నారు. స్కూల్ లిల్లింగ్ కలర్ తరగ వేయాలని కోరారు. మన ఊరు మనబడి పథకం ఉప్పల్ ప్రభుత్వ పాఠశాలకు ఎందుకు అమలు కాదని ప్రశ్నించారు. వెంటనే ఆ పథకాన్ని ఉప్పల్ ప్రభుత్వ పాఠశాలలో పాటుగా ఇతర ప్రభుత్వ పాఠశాలలకు కూడా అమలు చేయాలని కోరారు. మేడ్చల్ జిల్లాలో 15 మండలాలు ఉండగా.. ఈ మండలాలకు ముగ్గురే విద్యాధికారులు ఉండడం సిగ్గుచేటన్నారు. మండలానికి ఒక విద్యాధికారి వొచ్చున పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మాటల ప్రభుత్వంగా కాకుండా చాతల ప్రభుత్వంగా ఉండాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికైనా విద్యాధికారులను మండలానికి ఒకరిని కాకుండా రాబోయే రోజుల్లో పెద్ద పత్తున ఉద్యమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఎస్ ఎఫ్ఐ ఉప్పల్ జోన్ కార్యదర్శి ఉజ్జకంర, ఉప్పల్ మండల అధ్యక్షుడు శివ, జిల్లా కమిటీ సభ్యులు అరుణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

మనుషులను మనుషులుగా చూడని మనుస్మృతిని పాతిపెట్టాలి

- కేవీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ప్రకాష్

నవతెలంగాణ-తుర్కయాంజల్

మనుషులను మనుషులుగా చూడని మనుస్మృతిని మట్టి లో పాతిపెట్టాలని కేవీఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాశ్ కారత్ అన్నారు.బుధవారం కేవీఎస్ తుర్కయాంజాల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో మనుష్యుని వ్యక్తిరేకిస్తూ అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాశ్ కరత్ మాట్లాడుతూ ఆరెస్ఎస్, బీజేపీ మను ధర్మ శాస్త్రాన్ని ముం దుకు తెస్తూ రాజ్యాంగాన్ని తుంగలో 22న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో విడుదల చేయడం జరుగు తుందని, దానిని కేవీఎస్, అంబేద్కర్ ఇతర దళిత సామా జిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయన్నారు. అంబే డ్కర్ రాసిన రాజ్యాంగం అందరికీ ఉపయోగిం చేలా ఆర్ఎస్ఎస్ ప్రచారం చేస్తున్నదని.. అందులో భాగంగానే మనుస్మృతి ని ముందుకు తీసుకొస్తున్నాయ న్నారు. దాన్ని విడుదల చేయడం అంటే మళ్ళీ మన సమా జాన్ని 100 ఏండ్లు వెనక్కు నెట్టడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. మను ధర్మ శాస్త్రాన్ని ముందుకు తీసుకురావడం కోసం బీజేపీ, ఆర్ఎస్ఎస్ గత కొంతకాలంగా భారత రాజ్యాంగాన్ని రద్దు చేయాలని ప్రయత్నం చేస్తున్నా యన్నారు. వెంటనే మను ధర్మశాస్త్ర రాజ్యాంగాన్ని విరమిం చుకోవాలని, భారత రాజ్యాంగాని కాపాడాలని చెప్పి కేవీఎస్ ఇతర సామాజిక దళిత సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయన్నారు. కేవీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్, రవీంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాగొంతుక కామ్రేడ్ బొమ్మగాని ధర్మ భిక్షం

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరులు, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత మాజీ పార్లమెంట్, శాసన సభ సభ్యులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గీత వనివాళ్ల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ బొమ్మ గాని ధర్మభిక్షమని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజ్ రవీంద్రా చారి అన్నారు. బుధవారం అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలో ధర్మభిక్షం 101వ జయంతి సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజ్ రవీంద్రాచారి, కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలతో పాటు, పలువురు నేతలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయుధ పోరాటంలో ప్రధాన భూమిక పోషించి వందలాది ఎకరాల భూములను పేదలకు పంచిన ప్రజల నాయకుడు ధర్మభిక్షం అన్నారు. నిజాంను ఎదిరించి ప్రజల్లో ఉద్యమ చైతన్య స్ఫూర్తిని నింపిన కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షమనారు. కులవత్తుల అభివృద్ధి కోసం కార్మిక సంఘాలు ఏర్పాటు చేసి, నిష్పక్షపాతంగా దాన, ధర్మం చేసిన మహానాయకుడన్నారు. అందుకే ఆయనకు ధర్మభిక్షంగా పేరు వచ్చిందన్నారు. విద్యార్థుల కోసం స్వచ్ఛందంగా హాస్టల్‌లను నడిపారన్నారు. బొమ్మగాని ధర్మభిక్షం శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే మందెరెడ్డి కిషన్ రెడ్డి పార్టీలకు అతీతంగా ధర్మభిక్షం ఆడిటోరియం నిర్మాణానికి స్థలం ఇస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. అందుకు పది లక్షల రూపాయల నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పద్మతి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ హరినింగ్ నాయక్, నాయకులు కేతరాజు నరసింహ, దాసరి ప్రసాద్,నారాయణ వుల్లయ్య, యాదగిరి, నిరంజన్ చందన , సీపీఐ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పీర్‌పేట్ : ధర్మభిక్షం 101 జయంతి సందర్భంగా చిత్రపటానికి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రజల మనిషి తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, స్వాతంత్ర సమర యోధుడు ధర్మభిక్షం అని కొనియాడారు. సీపీఐ బాలాపూర్ మండల నాయకులు అయిదెల వెంకటరమణ రెడ్డి, సభ్యులు దశరథ, శంకర్, రాజు, లక్ష్మమ్మ, రజియా బేగం, అంజయ్య పాల్గొన్నారు.

నేడు ఆశా వర్కర్ల ధర్నాను జయప్రదం చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం మీనా

నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్రంలో సుమారు 26 వేల మంది ఆశా వర్కర్లు పనిచేస్తున్నారని, వారికి ఫిక్స్ వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం మీనా డిమాండ్ చేశారు. బుధవారం వారు నవతెలంగాణతో మాట్లాడుతూ.. గురువారం జరగబోయే ఆశా వర్కర్ల ధర్నాను రాష్ట్రంలో ఉన్న ఆశాలు దరూ భారీగా కదలివచ్చి ఇందిరా పార్క్ దగ్గర జరుగుతున్న ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఆశాలు 18 సంవత్సరాల నుంచి రాష్ట్రంలోని పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారని.. వీరంతా మహిళలు ఐదుగు బలహీన వర్గాలకు చెందిన వారన్నారు. పాలిథిషిలలు నిషేధం పాటిస్తున్నా ఆశాలకు ఎలాంటి పనులు అప్పగించవద్దని తెలిపారు. కంటి వెలుగు లేపోతే తదితర ప్రభుత్వం నిర్దయించిన అన్ని పనులు ఆశాలు చేస్తున్నారన్నారు. ఇన్ని పనులు చేస్తున్న ఆశాలకి నేటికీ ఫిక్స్ వేతనం లేదని, పీఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కనీసం ప్రసూతి సెలవులు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఆశాలను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం ఇవ్వాలని, 108 రోజులు ఆశాలు సమ్మె చేశారని... స్వయం ముఖ్యమంత్రి ప్రగతిభవన్‌లో ఆశలతో సమావేశం ఏర్పాటు చేసి ఈ సమావేశంలో 6000 రూపాయలు ఫిక్స్ వేతనం ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. తర్వాత కలిలలో ఇచ్చిన హామీలు ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. ఏపీలో ఇస్తున్నట్లు తెలంగాణలో కూడా ఆశాలకు 10,000 ఫిక్స్ వేతనం నిర్దయించాలని కోరుతున్నా ప్రభుత్వం నేటికీ ఫిక్స్ వేతనం నిర్దయం అనేది చేయలేకపోవడం తెలిపారు. ఆశాలకు కనీస వేతనం రూ. 26 వేల ఇవ్వాలని, 2022 డిసెంబర్ 6 నుంచి నిరవధింగా లిపసి నర్సేసు ప్రభుత్వం అదనంగా డబ్బులు చెల్లించాలని, 2023 జనవరి 18 నుంచి నిరవధింగా కంటి వెలుగు పనికి అదనంగా డబ్బులు చెల్లించాలని, వనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు.

సరూర్‌నగర్ ఇన్‌స్పెక్టర్‌గా ఎస్ జానకి రెడ్డి

నవతెలంగాణ-సరూర్‌నగర్

సరూర్ నగర్ పోలీస్ స్టేషన్‌కు నూతన ఇన్‌స్పెక్టర్‌గా ఎస్ జానకి రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు సరూర్‌నగర్ సీఐగా ఉన్న సీతారాం జహంగీర్ నగర్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ పై వెళ్లారు. ఈ మేరకు భువనగిరి మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న జానకి రెడ్డి బదిలీపై సరూర్‌నగర్‌కు వచ్చారు.

నెర్రపల్లివాసులకు ఎకరాకు 800 గజాల స్థలం ఇవ్వాలి



నవతెలంగాణ-తుర్కయాంజల్

ఇబ్రహీంపట్నం మండలంలోని నెర్రపల్లి గ్రామం లోని రైతులకు ప్రభుత్వం సేకరిస్తున్న భూమి నుంచి ఎకరా భూమికి ఎనిమిది వందల గజాల చొప్పున ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఇబ్రహీంపట్నం ఆర్డీఓ కు వినతిపత్రం అందజేశారు. ఆర్డీవో 600 గజాలు ఇస్తామని ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్డీవో తో జిల్లా రైతు సంఘం కార్యదర్శి బి మధుసూదన్ రెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్షులు ఎం రాజుప్రెడ్డి, రైతు సంఘం మండల కార్యదర్శి సిహెచ్ మునియ్య, రైతు సంఘం నెర్రపల్లి గ్రామ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో చర్చించామని తెలిపారు. రైతులకు ఎకరాకు 800 గజాలు ఇవ్వాల్సిందేనని కోరామన్నారు. ఈ విషయం పైఅధికారులతో చర్చించి రైతులకు తగిన సహాయం అందజేస్తామని ఆర్డీవో హామీ ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామ రైతు సంఘం కమిటీ సభ్యులు. దుబ్బాక లింగం, బలయ్య, దాసు, బాలయ్య, రంగయ్య, జంగయ్య నరసింహ, మల్లయ్య కిష్టయ్య పాల్గొన్నారు.

'ఇష్టపడి చదివి లక్ష్యాన్ని చేరుకోవాలి'

నవతెలంగాణ -సరూర్‌నగర్

విద్యార్థులు చదువును ఇష్టపడి చదువుతూ ఆనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని భాష్యం పాఠశాల జెడ్ ఈ ఓ ఆంకమ్మరావు అన్నారు. భాష్యం పాఠశాల 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు కిస్టెన గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంకమ్మరావు, ప్రిన్సిపల్ అశ్రిరా వులు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అంకమ్మరావు మాట్లాడుతూ విద్యార్థులందరూ మంచి నిర్దయాలు తీసుకొని భవిష్యత్తులో తల్లిదండ్రులకు ఎంతో ప్రేరణగా ఉన్నత స్థానాలకు ఎదగాలంటే కష్టపడి చదవాలని అన్నారు. అశ్రిరావు మాట్లాడుతూ సమా జంలో మంచి పౌరులుగా గుర్తింపు తెచ్చుకోవాలని అన్నారు. భవిష్యత్తులో ఎలా నడుచుకోవాలో సమస్య లను ఒత్తిడిని ఎలా అధిగమించాలో వారికి వివరించారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి

ప్రజా సమస్యలు గాలికోదిలి కేసీఆర్ భజన చేస్తున్న మంత్రి

- హత్ సే హత్ జోడో యాత్రలో తోటకూర వజ్రేష్ యాదవ్

నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పక్కన పెట్టి భజన రాజకీయాలు చేస్తున్న మంత్రి మల్లారెడ్డిని వచ్చే ఎన్నికల్లో ఇంటికి సాగనంపాలని టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. "హత్ సే హత్ జోడో" యాత్రలో భాగంగా బుధవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో నగర అధ్యక్షుడు పోగుల నరసింహ రెడ్డి అధ్వర్యంలో ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎండ్ల తరబడి ఇండ్లు, స్థలాల్లో నివాసముంటున్న వారిని ఇప్పుడు అవి ఎక్క బోస్తు భూములంటూ ఇబ్బందులు పెడుతుండటో బాధ్యత కలిగిన మంత్రిగా మల్లారెడ్డి ఆసెంట్లీలో కసినం స్పందించక పోవడం సిగ్గు చేటని ఎద్దేవా చేశారు. ముంపు ప్రాంత ప్రజల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు గాను ఎన్ఏపీపీ ప్రాజెక్టు కింద 110 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని ఆర్థాలాల చేశారేగాని ఇప్పటికీ ఆ పనులకు అతి గతి లేకుండా పోయిందని విమర్శించారు.నగరంలో ఎక్కడా చూసిన రోడ్లు పరిస్థితి చాలా అధ్వస్తంగా కనిపిస్తున్నాయని స్పందించిన దాఖలాలు లేవని అన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అందుకే వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. అధికారంలోకి వస్తే అందరికీ డబుల్ ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పిన హామీ ఎక్కడ పోయిందని ప్రశ్నించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిష్టర్ గౌడ్, 28 వ డివిజన్ కాంగ్రెస్ కార్పొరేటర్ రాపోలు ఉపేందర్,కార్పొరేటర్ బొమ్మక కళ్యాణ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి కొత్త ప్రభాకర్ గౌడ్,తెలంగాణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొన్నం తరుణ్ గౌడ్,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ బొమ్మక్ కళ్యాణ్,కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ మాజీ మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మియాదవ్ కాంగ్రెస్ నాయకులు అసర్ల బీరప్ప, మేడ్చల్ నియోజకవర్గం బీ బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుర్రి మహేష్, మరు సుధన్ రెడ్డి,పోగుల వీర రెడ్డి,పోగుల శంకరయ్యసింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,వెంకటేష్ గుప్త,పోగుల దిలీప్ రెడ్డి,హరినాథ్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,తోటకూర రాజు యాదవ్,సింగిరెడ్డి రాజు రెడ్డి,జ్ఞానేశ్వర్,మేకల యాదగిరి,కాంగ్రెస్ రాపోలు రాము స్వామి, దానగళ్ల శ్రీరాములు, మైసగళ్ల రాజు పాల్గొన్నారు.

పేద కుటుంబాలను అభివృద్ధిలోకి తేవడమే లక్ష్యం

నవతెలంగాణ-బడంగ్ పేట్

నమాజంలో ఉన్న పేదరిని కుటుంబాన్ని అభివృద్ధిలోకి తీసుక రావటమే తమ లక్ష్యమని బీఆర్ఎస్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే కొత్త మనోహర్ రెడ్డి అన్నారు. బుధవారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న కుర్మల్ గుడ గ్రామంలో నివాసం ఉంటున్న పేదకుటుంబాలకు 60 గజాల నివాస స్థలం ఉచితంగా పంపిణీ చేశారు .అందులో కుర్మల్ గూడ, ఇంద్రనగర్‌లో నివాసం ఉంటున్న ఎ.రామలింమ్మ భర్త శ్రీను, కే. బభ్యమ్మ భర్త దేవయ్యలకు ఒక్కొక్కరికి 60 గజాల ఇండి స్థలం మొత్తం 120 గజాల తన సొంత భూమిని ఉచితంగా పంపిణీ చేశారు.

'విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి'



నవతెలంగాణ-బడంగ్‌పేట్

నేటి సమాజంలో ఉన్న విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని బడ్ వన్ ఆకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం పేర్కొంది. బడంగ్ పేట్, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న బడ్ వన్ ఆకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్‌లో మొదటి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. మొదటి వార్షికోత్సవంలో భాగంగా విద్యార్థుల చేసిన ఆట, పాటలు, నత్యాలతో అందరిని అలరించాయి. చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమెంటోలు ఇవ్వడం తో పాటు, విద్య ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎన్‌కాంబ్ శ్రీకాంత్ రెడ్డి, ఆకాడ మిక్ ఎన్‌చార్జి రూపారెడ్డి, రాజేందర్ రెడ్డి, పాఠశాల యజమాన్యం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డ వివాహానికి ఉప్పల ఫౌండేషన్ సాయం

నవతెలంగాణ-నాగోల్

పేద కుటుంబానికి చెందిన ఆడబిడ్డ వివాహానికి ఉప్పల ఫౌండేషన్ సహాయాన్ని అందించి చేయూతనిచ్చింది. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం రహీం ఖాన్ గూడకు చెందిన కళ్లాజి వివాహం కోసం సహాయం అందించాలని కోరుతూ ఆమె కుటుంబసభ్యులు బుధవారం ఉప్పల శ్రీనివాస్ గుప్తాను నాగోల్‌లోని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఆయన స్పందించి ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళసూత్రం, మెట్టెలు, చీర, గాజులను పెండ్లి కూతురు బంధువులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులాలకతీతంగా ప్రతీ పేదింటి ఆడబిడ్డ పెండ్లికి సహాయం అందిస్తామన్నారు. వధువు బంధువులు నరసింహారెడ్డి, పూర్ణచారి తదితరులున్నారు.

'ఇష్టపడి చదివి లక్ష్యాన్ని చేరుకోవాలి'

నవతెలంగాణ -సరూర్‌నగర్

విద్యార్థులు చదువును ఇష్టపడి చదువుతూ ఆనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని భాష్యం పాఠశాల జెడ్ ఈ ఓ ఆంకమ్మరావు అన్నారు. భాష్యం పాఠశాల 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు కిస్టెన గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంకమ్మరావు, ప్రిన్సిపల్ అశ్రిరా వులు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అంకమ్మరావు మాట్లాడుతూ విద్యార్థులందరూ మంచి నిర్దయాలు తీసుకొని భవిష్యత్తులో తల్లిదండ్రులకు ఎంతో ప్రేరణగా ఉన్నత స్థానాలకు ఎదగాలంటే కష్టపడి చదవాలని అన్నారు. అశ్రిరావు మాట్లాడుతూ సమా జంలో మంచి పౌరులుగా గుర్తింపు తెచ్చుకోవాలని అన్నారు. భవిష్యత్తులో ఎలా నడుచుకోవాలో సమస్య లను ఒత్తిడిని ఎలా అధిగమించాలో వారికి వివరించారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్య

సినర్జీమ్ ఎంఎల్ఆర్ఐటీ మధ్య ఒప్పందం

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎడిటీ అండ్ వెల్డింగ్ టెక్నాలజీస్‌పై సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ని స్థాపించడానికి సినర్జీమ్ మరి లక్ష్మణ్‌రెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. మరి లక్ష్మ రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సినర్జీమ్ ఉపాధి కోసం అధునాతన సాంకేతిక శిక్షణపై సహకరించడానికి అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ భాగస్వామ్యం మెకానికల్/ఏరోనాటికల్ విద్యార్థులు, ఉద్యోగుల నైపుణ్యాన్ని పెంచుతుందనీ, పరిశ్రమలో మెరుగైన ఉపాధి అవకాశాలను అందిస్తుది వెల్డింగ్ ఎన్‌డీటీ టెక్నాలజీస్‌పై సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ని ఏర్పాటు చేయడం ద్వారా మెకానికల్, ఏరోనాటికల్ విభాగాలను మెరుగుపరచడంలో ఈ ఎంఓయూ ప్రభావవంతమైన పాత్ర పోషిస్తుంది. ఇది తరగతి గది, పరిశ్రమల నిర్దిష్ట ఆచరణాత్మక శిక్షణ ద్వారా నైపుణ్యాన్ని పెంపొందించడం ద్వారా పరిశ్రమ పరిజ్ఞానం, అంతర్జాతీయ ధవపత్రాలను పొందడంలో ఇంజినీరింగ్ విద్యార్థులకు సహాయం చేస్తుంది. పారిశ్రామిక విద్యలో శ్రేష్ఠతకు నాణ్యమైన డెలివరీని నిర్ధారిస్తుంది అని కాలేజీ సెక్రటరీ మరి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస రావు మాట్లాడుతూ ఈ ఎంఓయూ ఉమ్మడి పరిశోధన ప్రాజెక్ట్‌లు, ఇంటర్‌షిప్‌లకు అవకాశాలను కల్పిస్తుందన్నారు. విద్యార్థులు వివిధ తయారీ పరిశ్రమలలో అనుభవాన్ని పొందడానికి కంపెనీ ఉద్యోగులతో కలిసి పని చేయవచ్చు అన్నారు. దీనివల్ల విద్యార్థులు తమ సాంకేతిక, వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించుకోగలుగుతారు. పరిశ్రమలో ఉపాధి కోసం బాగా సిద్ధపడే అవకాశం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిర్జిమ్ నుంచి జి. విజయ్ కుమార్, మేనేజింగ్ పార్టనర్ అండ్ సీఈఓ, గుల్ఫ్ సర్వేవ్ ఎంఎల్ఆర్ఐటీ నుంచి డా.కె.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్, మరి లక్ష్మ రెడ్డి, చైర్మన్, మరి రాజశేఖర్ రెడ్డి, కార్యదర్శి, మరి శ్రేయారెడ్డి, డైరక్టర, వెంకటేశ్వర్ రెడ్డి, హెచ్ఓడీ, మెకానికల్, సత్యనారాయణ గుప్తా, హెచ్ఓడీ, ఏరోనాటికల్, పి.రవి చంద్ర, ప్లేస్‌మెంట్స్ హెడ్, డీవీఎస్ఎన్ గుప్తా, హెచ్ఓడీ, ఏరోనాటికల్ ఇంజినీరింగ్ పాల్గొన్నారు.

డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా సురేఖ ఓం ప్రకాష్

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా గన్ ఫౌండ్రీ కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ నియమించారు. ఈ నియామకం బుధవారం నుండే అమల్లోకి వస్తుందని ఆ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ మాట్లాడుతూ డివిజన్ లో పార్టీ పటిష్టత కు కృషి చేస్తున్నామన్నారు. పార్టీ గుర్తించి జీహెచ్ఎంసీ ఫ్లోర్ లీడర్ గా తనను నియమించడంతో పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు. అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ కల్పించిన ఈ అవకాశం గన్ ఫౌండ్రి డివిజన్‌కు దక్కిన గొప్ప గుర్తింపుగా భావిస్తున్నామని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన పార్టీ పెద్దలకు, ఈ గుర్తింపు రావడానికి కారణమైన డివిజన్ ప్రజలకు, తన వెన్నంటూ ఉండి నడికార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, కార్యాలయంలో కార్పొరేటర్‌కు అభినందనలు తెలిపారు.

జీహెచ్ఎంసీ బీజేపీ సెక్రెటరీగా సరళ

నవతెలంగాణ-సనత్‌నగర్

జీహెచ్ఎంసీ బీజేపీ సెక్రటరీగా అమీర్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ కెతినేని సరళ నియామకమయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ నియామకపత్రం విడుదల చేశారు. వీరి నియామకం పట్ల అమీర్‌పేట్ డివిజన్‌లోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ సరళకి అభినందనలు తెలిపారు.

తత్వశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో లెక్చర్

నవతెలంగాణ-ఓయూ

తత్వశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ వంశీధర్ ఆధ్వర్యంలో బుధవారం ఆర్ట్స్ కళాశాల లో "జంతు నైతిక తత్వశాస్త్రం-పరిచయం" అనే అంశంపై ఒకరోజు అతిథి ఉపన్యాస కార్యక్రమం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల రూమ్ నెంబర్ 121 ఈ క్లాస్ రూమ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గెస్ట్ లెక్చరర్‌గా స్పెయిన్‌కు చెందిన శాంతియాగో యూనివర్సిటీ తత్వశాస్త్ర, జంతు పరిణామశాస్త్ర ప్రొఫెసర్ ఆస్కార్ హెూట పాల్గొని అతిథి ఉపన్యాసం ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ.చింత గణేష్ ముఖ్య అతిథిగా విచ్చేయగా యుజిసి డీన్ అఫైర్స్ ప్రో.జి. మల్లేశం ప్రత్యేక అతిథిగా విచ్చేసి ప్రసంగించారు.

వృక్ష శాస్త్ర విభాగంలో రెండు రోజుల సెమినార్

నవతెలంగాణ-ఓయూ

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (టీఎస్‌కాస్ట్) సౌజన్యంతో ఉస్మానియా యూనివర్సిటీ సైన్స్ కళాశాలలోని వృక్ష శాస్త్ర విభాగం (బొటాని), ప్రొఫెసర్ ఏ. సబితా రాణి ఆధ్వర్యంలో "సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్ ఇండియా: అచీవ్‌మెంట్స్ అండ్ చాలెంజెస్" అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ నెల 28న, సైన్స్ దే పురస్కరించుకుని ఫిబ్రవరి 14, 15 తేదీల్లో రెండు రోజుల పాటు జరిగిన ఈ సదస్సులో మొదటి రోజు విద్యార్థులకు సైన్స్ అండ్ టెక్నాలజీపై అవగాహన కలిగించేలా పీజీ, యూజీ విద్యార్థులకు ఉపన్యాసం, వ్యాస రచన, పేపర్, పోస్టర్స్ ప్రజెంటేషన్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు 210 మంది పాల్గొన్నారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. బి.వీరయ్య అధ్యక్షతన జరిగిన ప్రారంభ, ముగింపు సమావేశాలకు ముఖ్య అతిథులుగా ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొ.పి. లక్ష్మీనారాయణ, యూజీసీ డీన్ ప్రొ.జి.మల్లేశం, ఓఎస్డి ప్రొ.బి.రెడ్డి నాయక్, సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (సీసీఎంబి) మాజీ డైరెక్టర్ డా.సిహెచ్. మోహన్ రావు, సి.డి.ఎఫ్.డి. డైరెక్టర్ తంగ రాజన్, వృక్ష శాస్త్ర విభాగాధిపతి ప్రొ.రమాదేవి, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్ పర్సన్ ప్రొ.సుజాత పాల్గొని సదస్సును ఉద్దేశించి, నేటి సమాజంలో శాస్త్ర సాంకేతిక రంగాల ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా సీసీఎంబి మాజీ డైరెక్టర్ డా. సిహెచ్. మోహన్ రావు మాట్లాడుతూ "దేశ ప్రగతిలో శాస్త్ర సాంకేతిక రంగాల పాత్ర కీలకం. శాస్త్ర సాంకేతిక రంగాలకు ప్రభుత్వాలు పెద్దపీట వేసి నిధులను పెంచాలి. విద్యార్థులు, పరిశోధకులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో వస్తున్న మార్పులు, ఎదుర్కొంటున్న సవాళ్లపై అవగాహన పెంచుకోవాలి" అని అన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే సైన్స్ టెక్నాలజీ అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థుల్లో బాల్యం నుండే విద్యార్థులకు సైన్స్ పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. దానికి ఉపాధ్యాయులు, అధ్యాపకులు విద్యార్థులను ప్రోత్సాహించాలని కోరారు. ప్రపంచ వ్యాప్తంగా, మన దేశం లో సైన్స్ లో వస్తున్న మార్పులు అభివృద్ధి, ఆవశ్యకతను వివరించారు. ఈ సదస్సులో జెవివి అధ్యక్షుడు కె.వెంకటేశ్వర్లు, మాజీ జెవివి అధ్యక్షుడు సత్య ప్రసాద్, ప్రో.అది నారాయణ, ప్రో.బి.ఎన్ రెడ్డి, వక్ష శాస్త్ర అధ్యాపకులు ప్రొ.కమలాకర్, ప్రొ.కె. శైలజ, డా.నాగేశ్వర్ రావు, డా.కిరణ్, డా.విజయ్ భాస్కర్ రెడ్డి, డా.చాయ, డా.వెంకట రమణ, డా.సయీద అజీమ ఉన్సిసా, డా.శశికళ, పార్ట్ టైమ్ అధ్యాపకులురమ్ము, డా.సుమన్, పరిశోధకులు డా.గాజుల ప్రభాకర్ పాల్గొన్నారు.

హైదరాబాద్ విమోచన ఉద్యమంపై అంతర్జాతీయ సదస్సు

నవతెలంగాణ-ఓయూ

నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఎంతో మంది పోరాటం చేసి, అసువులు బాసారనీ, వారి త్యాగాలను ఇప్పుడు మనం అనుభవిస్తున్నామని పలువురు వక్తలు అన్నారు. ఆర్యసమాజం నాయకత్వంలో స్వాతంత్ర్య సమరయోధులెంతో మంది రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడారని గుర్తు చేశారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల లో హైదరాబాద్ ముక్తి ఆందోళన కే స్వతంత్రతా సేనాని ఆధ్వర్యంలో " భారతీయ భాషలు " అనే అంశంపై ఒకరోజు అంతర్జాతీయ సదస్సును బుధవారం నిర్వహించారు. ఓయూ సంస్కృత, హిందీ, మరాఠీ, కన్నడ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో పండిత్ గంగారామ్ స్మారక మంచ్ ఈ సదస్సును నిర్వహించగా, ఆర్ట్స్ కళాశాలలోని రూం నెంబర్ 133 లో నిర్వహించిన ఈ సదస్సుకు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ.చింత గణేష్, వివిధ దేశాలు రాష్ట్రాలకు చెందిన ప్రొఫెసర్లు, పరిశోధకులు డాక్టర్ మహేంద్ర గోపాల్, ప్రొఫెసర్ కేశవనారాయణ, ప్రతిభా, రశ్మీ ద్వివేది తదితరులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజాకార్లకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో గంగారామ్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆనాడు రాజ్యంలోని మెజారిటీ హిందువుల పై లైంగిక దాడులు, దమనకాండ లూటీలు జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటి భారత హెూంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో పోలీస్ యాక్షన్ జరిపి, నిజాం రాజును లొంగదీసుకుని, హైదరాబాద్ రాజ్యానికి విముక్తి కల్పించారని చెప్పారు హైదరాబాద్ విముక్తి ఉద్యమాన్ని పాఠ్యాంశాలలో చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గంగారాం స్మారక్ మంచ్ అధ్యక్షుడు భక్తరామ్, కార్యదర్శి కలికాంత్ భారతి, ప్రొఫెసర్ విద్యానంద, ప్రొఫెసర్ మాయాదేవి, డాక్టర్ నమ్రత బాగ్డా, డాక్టర్ లింగప్ప గోనాల్, డాక్టర్ ధర్మతేజ, డాక్టర్ రాజ్నారాయణ్, ప్రదీప్ జాజా, తదితరులు పాల్గొన్నారు.

33 ఏండ్ల మహిళకు లాప్రోస్కోపిక్ పద్ధతిలో శస్త్ర చికిత్స

నవతెలంగాణ-సిటీబ్యూరో

వికారాబాద్ జిల్లా ఎన్నారాం గ్రామానికి చెందిన 33 ఏండ్ల మహిళ సుమిత్ర తీవ్రమైన కడుపునొప్పి భాదపడుతున్నదని బంధువులు అమిర్‌పేటలోని ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ వైద్యులను సంప్రదించారు. భోజనం తర్వాత ఏర్పడే ఈ కడుపునొప్పితో పాటూ వికారం, వాంతులు రావడం, కడుపు ఉబ్బరం, ఆకలి తగ్గిపోవడం, బరువు తగ్గడం, ఊపిరితిత్తులలో నొప్పితో మొదలై గుండె పోటు వచ్చిందన్న రీతిలో ఎడమ చేతిలో తీవ్రమైన నొప్పి, తీవ్రమైన అలసట వంటి లక్షణాలతో రెండేండ్లుగా ఆమె భాదపడుతోంది. పలువురు వైద్యులను సంప్రదించి వివిధ రకాల మందులను వినియోగించినా సమస్య కు పరిష్కారం లభించకపోగా ఆమె ఆరోగ్యం క్షీణించడం ప్రారంభమైంది. రోగి పరిస్థితిని నిశితంగా గమనించిన ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ వైద్యులు అల్ట్రా సౌండ్ డాప్లర్ పరీక్షతో పాటూ సీటీ యాంజియోగ్రఫీ నిర్వహించారు. ఈ పరీక్షలో ఊపిరితిత్తుల వద్ద ఉండే ఆర్క్ ఆకారంలో ఉంటే డిష్యూ ద్వారా బాహ్య ఉదరకుహర ధమని ఒత్తిడికి గురై నొక్కబడడం వల్ల డన్‌బార్ సిండ్రోమ్ అనే ఆరోగ్య సమస్య తలెత్తిందని వైద్యులు గుర్తించారు. పొత్తి కడుపు పై భాగంలో నొప్పి లక్షణం మాత్రమే కనిపిస్తూ లక్షమంది రోగులలో ఇద్దరికి మాత్రమే వచ్చే అరుదైన ఆరోగ్య సమస్య ఇది. అయితే ఈ రోగి కి శరీరానికి తక్కువ కోత పెట్టే లాప్రోస్కోపిక్ పద్ధతిలో శస్త్ర చికిత్సను చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా డా.బి.సజన్ కుమార్, సీనియర్ కన్సల్టెంట్ అండ్ జనరల్ లాప్రోస్కోపిక్ సర్జరీ వారు మాట్లాడుతూ ఎందుకు వస్తుందో తెలియని పొత్తి కడుపు నొప్పితో వచ్చే ఈ సిండ్రోమ్ అనే ఆరోగ్య సమస్య ప్రతి లక్ష మందిలో ఇద్దరికి మాత్రమే ఏర్పడే అవకాశముందని చెప్పారు. ప్రతి ముగ్గురు మహిళలలో ఒక పురుషునికి మాత్రమే ఈ సమస్య ఏర్పడవచ్చని అన్నారు. ప్రస్తుతం ఈ సమస్యతో భాదపడుతున్న మహిళ వయస్సు కూడా 18 నుంచి 30 ఏండ్ల మధ్య ఉన్నదని వివరించారు. సాధారణంగా ఇలాంటి లక్షణాలతో భాదపడే వారిని పరిశీలిస్తే వారికి esophagitis, pancreatitis, cholelithiasis ఆహారం పడకపోవడం వంటి ఆరోగ్య సమస్యలున్నాయని వైద్యులు భావిస్తుంటారని అన్నారు. అయితే ఈ సమస్యపై నిశితంగా అవగాహన ఉన్న నిపుణులైన వైద్యులు మాత్రమే ఇది సిండ్రోమ్ అనే ఆరోగ్య సమస్య అని నిర్ధారించగలరని చెప్పారు. ఈ ఆరోగ్య సమస్య రావడానికి సరైన కారణాలు ఇంకా నిర్ధారించబడలేదని అయితే మహిళలు, పురుషులు, చిన్న పిల్లలు అందరిలోనూ ఇది తెత్తవచ్చని వివరించారు. అందుకే తీవ్రమైన పొత్తి కడుపుతో భాదపడే రోగులకు సంబంధించి వ్యాధి నిర్ధారణ చేసే సమయంలో ఇతర వ్యాధులతో పాటూ ఈ సిండ్రోమ్ పై కూడా దృష్టి సారించాలని ఆయన సూచించారు.

బండ ప్రకాశ్‌కు అభినందనలు

నవతెలంగాణ-ఓయూ

శాసనమండలి డిప్యూటీ చైర్మెన్‌గా నియమితులైన బండ ప్రకాష్‌ని బుధవారం న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి అభినందనలు తెలియజేసినట్లు రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. కౌన్సిలర్ స్థాయి నుంచి డిప్యూటీ చైర్మన్ పదవిని ఒక బీసీ బిడ్డ దక్కించుకోవడం అభినందనీయమన్నారు. భవిష్యత్‌లో మరెన్నో ఉన్నత పదవులు ఆశించాలని కోరుకుంటున్నట్లు లింగంగౌడ్ తెలిపారు. జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పానుగంటి విజయ్, మల్లిభార్జున యాదవ్ పాల్గొన్నారు.

లాటిన్ అమెరికా, గల్ఫ్ దేశాల దౌత్య మిషన్ల అధిపతులతో సమావేశం

నవతెలంగాణ-అంబర్‌పేట

ఆర్కిటిక్ కౌన్సిల్ రష్యా చైర్మెన్‌షిప్ కోసం ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు మాస్కోలో లాటిన్ అమెరికా, గల్ఫ్ దేశాల దౌత్య మిషన్ల అధిపతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దౌత్యవేత్తలకు ఆర్కిటిక్, కీలకమైన అవకాశాల గురించి ప్రదర్శన ఇచ్చారు. 'ఆర్కిటిక్ ప్రాంతంపై ప్రపంచ దృష్టిని మెరుగుపర్చడాన్ని మేం చూస్తున్నాం. ఇక్కడి వాతావరణం ప్రపంచ సగటు కంటే నాలుగు రెట్లు వేడెక్కుతుంది. వాతావరణ మార్పు ఆర్కిటిక్ షిప్పింగ్ అభివృద్ధికి పరిస్థితులను సృష్టిస్తుంది. రవాణా అభివృద్ధి హైడ్రోకార్బన్ నిక్షేపాలు, ప్రపంచ శక్తి పరివర్తనకు అవసరమైన కీలక పదార్థాలను అభివృద్ధి చేయడం సాధ్యపడుతుంది' అని రష్యా విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ రాయబారి నికోలయ్ కోర్చునోస్ అన్నారు.

తెలంగాణ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ (డిహెచ్) డాక్టర్ శ్రీనివాసరావును శాలువాతో ఘనంగా సన్మానించిన బీఆర్ఎస్ ఉద్యమకారుడు ఆర్వి మహేందర్ కుమార్, తదితరులు.

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

నవతెలంగాణ 6
మల్కాజిగిరి
గురువారం 16 ఫిబ్రవరి 2023

కాలనీ ప్రజలకు మంచి నీరు అందజేస్తాం

● సర్పంచ్ టి.ధర్మేందర్

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

చీర్యాల గ్రామంలోని ప్రజలకు తాగు నీరు అందించేందుకు కృషి చేస్తానని సర్పంచ్ తుంగ ధర్మేందర్ అన్నారు. గ్రామంలోని ఈడెన్ గార్డెన్ కాలనీ ప్రజలకు మంచి నీరు అందించేందుకు మంచి నీటి పైప్ లైన్ పనులు జరుగుతుండటంతో బుధవారం సర్పంచ్ పరిశీలించారు.పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను వారు ఆదేశించారు.

మధురానగర్‌లో పర్యటించిన బీఆర్ఎస్ నేత

నవతెలంగాణ- నేరేడ్ మెట్

ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు బుధవారం బీఆర్ఎస్ మల్కాజ్‌గిరి సర్కిల్ ఉపాధ్యక్షుడు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని మధురానగర్ రోడ్ నెం 6లో అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన రోడ్డు, డ్రయినేజీ సమస్యలను పరిశీలించారు. ఈ రోడ్డులో తరుచూ నీరు రోడ్డు పైనా నిలచిపోతుండడంతో, దానికి శాశ్వత పరిష్కారం చేస్తామని ఆయన చెప్పారు. త్వరలో కొత్త రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. మల్కాజిగిరి సర్కిల్ ఏఈ సజన,వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ నాయక్, కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ హుండీ లెక్కింపు

నవతెలంగాణ- నాచారం

నాచారం డివిజన్ పరిధిలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న శ్రీ మహంకాళి సహిత మహాకాశేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు ఈవో వెంకన్న ఆధ్వర్యంలో జరిగింది. ఆలయ భక్త బృందం, పూజారులు, ఈవో, ఇన్స్పెక్టర్ పర్యవేక్షణలో హుండీ లెక్కింపు కొనసాగగా రూ.3,14,661 ఆలయానికి భక్తులు సమర్పించినట్లు తేలిందని ఆలయ ఈవో వెంకన్న తెలిపారు. 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉండి లెక్కింపు కొనసాగింది. లెక్కింపు కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు వేదాంతం నరసింహమూర్తి, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ప్రణీత్, మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ పోగుల వెంకట రమణారెడ్డి పాలక మండల సభ్యులు, శంకర్, వేణు, సుగుణాకర్, రాజిరెడ్డి, స్థానికులు గద్ద యుగేందర్, శ్రీరామ్ సత్యనారాయణ భక్తులు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నేరేడ్ మెట్

అల్వాల్ లోని శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం వారోత్సవాల్లో భాగంగా బుధవారం ఆలయ వ్యవస్థాపకులు, కార్య నిర్వాకులు మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శనివారం మహాశివరాత్రి శని త్రయోదశి పురస్కరించుకొని ఉదయం ఐదు గంటలకే శనీశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని చెప్పారు. నవగ్రహ పూజల లో పాల్గొనే భక్తులు ముందు గానే తమ గోత్ర నామాలతో ఆలయంలో తనను సంప్రదించాలని భక్తులను కోరారు. 10 గంటల తర్వాత రుద్రాభిషేకం జరుగుతుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు

బీజేపీ గ్రేటర్ కోశాధికారిగా రాజ్యలక్ష్మి

నవ తెలంగాణ- నేరేడ్ మెట్

బీజేపీ గ్రేటర్ కోశాధికారిగా వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రేట ర్ లో బీజేపీ మరింత బలోపేతం చేస్తానని చెప్పారు. బండి సంజయ్‌కు, పార్టీ అధిష్టానానికి, సీనియర్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు

సమాజానికి సేవ చేసే వారు ఉన్నత స్థానంలో ఉండాలి

● పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మెన్ శ్రీనివాస్ గుప్తా

నవతెలంగాణ-కల్చరల్

సామాజానికి సేవ చేసేవారు సామాన్య ప్రజకు అందుబాటులో ఉండే వారు ఉన్నత స్థానంలో ఉండాలని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మెన్ శ్రీనివాస్ గుప్తా అన్నారు. రమణాచారి ఐ. ఏ. ఎస్ అధికారిగా అనంతరం ప్రభుత్వ సలహాదారుగా ఆయన చేస్తున్న సాంస్కృతిక సామాజిక సేవ ఉన్నత అధికారులకు మార్గదర్శనం కావాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు. శ్రీ త్యాగరాయ గాన సభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై గాన సభ నిర్వహణలో జరుగుతున్న ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కే.వీ.రమణా చారి జన్మదిన సప్తాహం లో భాగంగా శ్రీత్యాగరాయ గాన సభ కు చెందిన సంగీత గురువు ఉదయ్ కుమార్ శిష్య బృందం త్యాగరాజస్వామి కీర్తనలను మధురంగా గానం చేయగా నాట్య గురువు రేణుక శిష్య బృందం కూచిపూడి నర్తనం ఆకట్టుకుంది. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో అతిథిగా శ్రీనివాస్ గుప్తా పాల్గొని రమణాచారిని సత్కరించి మాట్లాడారు. తెలంగాణ గడ్డ పై పుట్టిన రమణాచారి తెలుగువారందరికీ ఆత్మ బంధువు అని కొనియాడారు. అధ్యక్షత వహించిన గాన సభ అధ్యక్షుడు కళా జనార్దన మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ అధికార పదవిలో ఉన్న సమయంలో ఏ శాఖ లో ఉన్న సమర్థవంతంగా పని చేసిన పాలనాదక్షుడు రమణాచారి అన్నారు. ఆయనకు పద్మ పురస్కారం రావాలని ఆకాంక్షించారు. డాక్టర్ రమణా చారి స్పందన తెలుపుతూ వేతనం, హోదా ల కోసం కాక సివిల్ సర్వీస్‌కు పోటీ పడే వారు సామాజిక సేవ కొసం రావాలని అన్నారు. జీవించినంత కాలంలో ఎంత మన వల్ల ఇతరులకు మేలు కలిగింది అని ప్రశ్నించుకుంటే ఆ జీవితం సార్థకమన్నారు

ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-కంటోన్మెంట్

మూడవ అంబేద్కర్ నగర్‌లో బుధవారం బంజారా యాత్ ఆధ్వర్యంలో సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జీ సాయన్న, బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి రాజశేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మహానియుడికి నివాళర్పించారు. అనంతరం ఎమ్మెల్యే సాయన్న తన నిధులతో రూ 3,50,000తో ఏర్పరచిన బోర్వెల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ నిస్వార్థత, కరుణ నిజమైన స్వరూపం... ఆయన బోధనలు, ఆధ్యాత్మిక మార్గదర్శకత్వం దేశ ప్రజలకు స్ఫూర్తిదాయకరం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సభ్యులు ప్రభాకర్, పాండు యాదవ్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ శ్రీనివాస్, పెద్దల నరసింహ, ముప్పిడి మధుకర్, రాజు సింగ్, ప్రవీణ్ యాదవ్,సురేష్, స్థానిక నాయకులు అశోక్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

నాచారం : ఆధ్యాత్మిక సంఘ సేవకుడు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం ఎంతో ఆదర్శప్రాయమని కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, బీఆర్ఎస్ ఉప్పల్ నియోజకవర్గ నాయకుడు బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సింగం చెరువు తండాలో పీరు నాయక్ ఆధ్వర్యంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మనిషి మనిషిగా ఎలా ఎదగాలో నేర్పిన మహనీయుడు ఆధ్యాత్మిక సంఘ సేవకుడు బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ దార్శని కుడు అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం సేవాలాల్ జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు కటార్ల భాస్కర్, వాసుదేవ్ గౌడ్, కుంటి కష్ణ, పీఆర్ ప్రవీ ణ్, శ్రావణ్, రఘు, రమేష్, రమణ, శ్రీనివాస్ యాదవ్, సింగం చెరువు తండా ప్రతినిధులు శంకర్ నాయక్, లింగా నాయక్, ఆనంద్ నాయక్ పాల్గొన్నారు.

పైప్‌లైన్ పనుల పరిశీలన

నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని కృష్ణానగర్ కాలనీలో రోడ్ నెం.4లో సీసీ రోడ్డు వేసే క్రమంలో ముందస్తు చర్యగా నూతన మంచినీటి పైప్ లైన్ పనులు చేపట్టగా ఆ పనులను కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ పరిశీలించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ ప్రజలకు మంచినీటి కష్టాలు లేకుండా చేయడమే కాకుండా రాబోయే రోజుల్లో కూడా ఇంకా ఎన్నో అభివద్ధి కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఏఈ వేణుగోపాల్, కృష్ణానగర్ కాలనీ సంక్షేమ సంఘ అధ్యక్ష కార్యదర్శులు సుఖేందర్ రెడ్డి, మల్లారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు దండెం నరేందర్, నిసార్ అహ్మద్ గోరి తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం అందజేత

నవతెలంగాణ-కాప్రా

తిరుమలనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు బోర్డు పరీక్షల నిమిత్తం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న సందర్భంగా ప్రభుత్వం స్నాక్స్ ఇస్తుండగా 10 రోజుల పాటు ఉదయం అల్పాహారం స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్‌తో కలిసి అందిస్తున్న లయన్స్ క్లబ్ చాటర్ ప్రెసిడెంట్ మల్లేష్ గౌడ్. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు స్థానిక నాయకులు మహేష్, కొయ్యడ జైపాల్, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులను మానవతా దృక్పథంతో ఆదుకోవాలి

నవతెలంగాణ-జవహర్ నగర్

దివ్యాంగులను మానవతా దక్పథంతో ఆదుకోవాలని శ్రీ హర్షిణి ఎన్జీవో భవాని ప్రసాద్ దంపతులు తిరునగరి అన్నారు. పుల్వామా దాడిలో దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన ఆర్మీ అమర వీరులను స్మరించుకుంటూ 30 మంది దివ్యాంగులకు ఉచితంగా నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 15 సంవత్సరాలుగా ఎంతోమంది నిరుపేద కుటుంబాలకు వృద్ధులకు ప్రతినెలా నిత్యావసర సరుకులు ఇచ్చి ఆదుకోవడం చాలా సంతోషం కలుగుతుందన్నారు. దివ్యాంగులను ఆదుకుంటున్న భవానికి, ఆత్మ విశ్వాసంతో ముందుకు వెళ్తున్న శ్రీ హర్షిణి ఎన్జీవోకు వికలాంగుల జిల్లా అధ్యక్షుడు మేరుగు శివ కష్ణ కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీబీఐ కోర్టు జడ్జి సిహెచ్. వరప్రసాద్, వెంకటేశ్వరరావు, లక్ష్మీ కావేరి, మన స్నేహం, తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు గుత్తికొండ కిరణ్ కుమార్, స్టేట్ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మెరుగు శివకష్ణ, కవిత, జయశ్రీ, విశ్వాస్, వెంకటేశ్వరరావు , రాజేందర్, సుగుణ, సుమలత తదితరులు పాల్గొన్నారు.

రామ్మూర్తి చేసిన సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ- నేరేడ్‌మెట్

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎం ఎల్ రామ్మూర్తి చేసిన సేవలు చిరస్మర ణీయమని కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ అన్నారు. బుధవారం వెంకటపురంలో ఏర్పాటు చేసిన సంతాప సభకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటిం చారు.అనంతరం నందికంటి శ్రీధర్ మాట్లాడుతూ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎం ఎల్ రామ్మూర్తి పార్టీ అభ్యన్నతికి ఎనలేని సేవలందించారని తెలి పారు. వెంకటాపురం కాంగ్రెస్ సీనియర్ నాయకులు నిమ్మ అశోక్ రెడ్డి, పద్మా రావు చంద్రశేఖర్, కంటెస్టెంట్ కార్పొరేటర్స్ సి ఎల్ యాదగిరి, సంజీవ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు సూర్య ప్రకాశ్ రెడ్డి, శ్రీనివాస్, పవన్ కుమార్, శివకుమార్, ఓంకార్, సాయికుమార్, శంకర్ మహిళా నాయకురాలు వీనస్ మేరీ , లక్ష్మి, వాణి, మూర్తి కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

బాధితునికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-కాప్రా

మారుతీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి సుధాకర్‌కు ఓ ప్రమాదంలో చెయ్యికి గాయం జరిగింది. విషయం తెలుసుకున్న బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి నేమూరి మహేశ్ గౌడ్ వారిని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పలుగుల మహేందర్, ఉపాధ్యక్షులు రమణ, జాయింట్ సెక్రటరీలు శ్రీకాంత్ రెడ్డి, శోభన్ చారి, కాలనీ సభ్యులు పుండరికం తదితరులు పాల్గొన్నారు .

కాకాగూడాలో రామకృష్ణ పర్యటన

నవతెలంగాణ-కంటోన్మెంట్

బీఆర్ఎస్ ప్రభుత్వం కంటోన్మెంట్ బోర్డు ప్రజల అవసరాలకు అనుగుణంగా తాగు నీటిని విడుదల చేయడం లేదని దాంతో వేసవి ప్రారంభంలోనే ప్రజలు గుక్కెడు నీళ్ల కోసం అల్లాడుతున్నారని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యులు బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు జె. రామకష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం బోర్డు ఐదో వార్డు కాకాగూడలో ఆయన పర్యటించారు. స్థానికులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నామని, ఐదు నుంచి వారం రోజులకు ఒకసారి తాగునీటి సరఫరా అవుతున్నదని తెలిపారు. రామకృష్ణ మాట్లాడుతూ.. ఉచిత మంచినీటి పథకం అమలు చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు ఆయా వార్డుల్లో తిరిగే పరిస్థితి లేదన్నారు. ఒక వేళ వస్తే నీటి సమస్యపై ప్రజలు తిరగబడి తరిమికొట్టాలని సూచించారు. నిజానికి 90 లక్షల గ్యాలన్ల తాగునీటి అవసరం ఉండగా కేవలం 50 లక్షల గ్యాలన్ల తాగునీటిని మాత్రమే బీఆర్ఎస్ ప్రభుత్వం సరఫరా చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేసారు. మంచినీటి సమస్య పరిష్కారం కోసం అవసరమైతే కంటోన్మెంట్ ప్రజలతో కలిసి ప్రగతిభవన్ ముట్టడిస్తామని హెచ్చరించారు. మిగిలిన సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని హామీచ్చారు. సత్యనారాయణ, రవి, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

వీర జవాన్లకు కొవ్వొత్తుల ర్యాలీతో నివాళులు

నవతెలంగాణ-వనస్థలిపురం

పుల్వామా దాడిలో అమరులైన వీర జవాన్లకు సంస్మరణగా నివాళి లర్పిస్తూ విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. భాగ్యలత సెంటర్ నుంచి శారదానగర్ కమ్యునిటీ హాల్, పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం వరకు కాండిల్ ర్యాలీ జరిగింది. హయత్ నగర్ కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి, వివిధ స్థాయిల నేతలు, యువత, మహిళలు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

18న మహా శివరాత్రి వేడుకలు

నవతెలంగాణ-వనస్థలిపురం

వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్‌లో నెలకొల్పిన శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో ఈ నెల 18న శనివారం మహాశివరాత్రి పురస్కరించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు, ఏకవార రుద్రాభిషేకములు ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఏకవార రుద్రాభిషేకములు నిర్వహించనున్నట్లు భుజంగ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాత్రి 10 గంటలకు "శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణము నిర్వహిస్తామని, లింగోద్భవ కాల సమయంలో రాత్రి 12 గంటలకు "ఏకదశ వార రుద్రాభిషేకం ఉంటుం దని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

- **డాక్టర్ ముజీబ్**

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు జన్మదిన సందర్భంగా టీఎన్జీవోస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు సేవారత్న డాక్టర్ ఎస్.ఎమ్. హుస్సేని(ముజీబ్) ఆధ్వర్యంలో నాంపల్లి గృహకల్పలోని కార్యాలయంలో గురువారం మెగా రక్తదాన శిబిరం జరగనుంది. దీనికి ఉస్మానియా మెడికల్ కాలేజ్ ఎంబీబీఎస్ విద్యార్థులను కలిసి మెగా రక్తదాన శిబిరంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేయగా.. సదరు విద్యార్థులు సానుకూలంగా స్పందిస్తూ తప్పక పాల్గొం టామని తెలియజేశారు. ఈ సందర్భంగా ముజీబ్ మాట్లాడుతూ కేవలం ఉద్యోగులు కాకుండా వారి బంధుమిత్రులూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని మంత్రికి వినతి

నవతెలంగాణ-బడంగ్ పేట్

జల్ పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న శ్రీరాం కాలనీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరుతూ బుధవారం కౌన్సిలర్లు కే.లక్ష్మినారాయణ,పల్లపు శంకర్‌లు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరాం కాలనీ ఏర్పడి ఎన్నో ఏండ్లు గడుస్తున్నా అభివృద్ధికి నోచుకోలేదని తెలిపారు. అన్ని రాష్ట్రాల నుంచి ఉపాధి కోసం వలస వచ్చి ఇక్కడ జీవిస్తున్నారన్నారు. మిని ఇండియాగా పేరున్నా అభివృద్ధిలో మాత్రం ఆమడ దూరంలో ఉందన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరారు. మంత్రి అందుకు సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.

ఆర్కేపురంలో హాథ్ సే హాథ్ జోడో అభియాన్ పాదయాత్ర

నవతెలంగాణ- సరూర్ నగర్

ఆర్కేపురంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాథ్ సే హాథ్ జోడో అభియాన్ పాదయాత్ర మొదటి రోజు నిర్వహించడం జరిగిందని కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ అల్కాపురి కాలనీ చౌరస్తాలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు పూలమాలతో నివాళి లర్పించి హాథ్ సే హాథ్ జోడో అభియాన్ పాదయాత్ర ప్రారంభించి గడప గడపకు తిరిగి ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజలకు తెలియజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి, కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ,కాంగ్రెస్ రాష్ట్ర యువజన నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, దేపసురేఖ, మాజీ జడ్పీటీసీ ఏనుగు జంగా రెడ్డి,కాంగ్రెస్ రామకృష్ణ పురం డివిజన్ అధ్యక్షులు పున్న గణేష్ నేత, బండి మధుసూదన్ రావు, ధనరాజ్ గౌడ్ ,మున్సిపల్ కార్పొరేషన్, డివిజన్ల అధ్యక్షులు పాల్గొన్నారు.

జల్‌పల్లి మున్సిపల్ అభివృద్ధికి రూ.45 కోట్లు

నవతెలంగాణ-బడంగ్‌పేట్

జల్‌పల్లి మున్సిపల్ అభివృద్ధికి రూ.45 కోట్ల నిధులు మంజూరయ్యయి. ఈ నేపథ్యంలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు హెచ్‌ఎండీఏ నిధుల నుంచి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి నిధులు మంజూరు చేయించటం మున్సిపల్ చైర్మెన్ అబ్దుల్లా సాది, వైస్ చైర్మెన్ పర్వీన్ నాజ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు సూరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఇప్పటికే మున్సిపల్ అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేయించారని తెలిపారు. ఆ నిధులతో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కషి చేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా పలు కాలనీలో సీసీ, బీటీ రోడ్లు ,డ్రయినేజీలు, విద్యుత్ దీపాలు, మిషన్ భగీరథ పథకంలో ఇంటింటికీ తాగు నీరు అందించటం జరుగుతుందన్నారు. మున్సిపల్ అభివృద్ధికి మరో రూ.45కోట్ల నిధులు మంజూరు చేయటం వల్ల మున్సిపల్ రూపు రేఖలు మారనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు కైసర్ బాం, సీనియర్ నాయకులు యూసుఫ్ పటేల్, జల్ పల్లి మున్సిపాల్టీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎక్బాల్ బిన్ ఖలీఫా, వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల జనార్ధన్, షేక్ జహంగీర్, కౌన్సిలర్స్, ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

'త్వరలోనే కేసీఆర్ ఇంటికి పోవుడు ఖాయం'

నవతెలంగాణ-బోడుప్పల్

తెలంగాణలో నియంత పాలన సాగిస్తున్న కేసీఆర్ త్వరలోనే ఇంటికి పోవుడు ఖాయమని బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు పెద్ది మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13 వ డివిజన్ లో బీజేపీ కార్నర్ మీటింగ్ కు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ప్రజా సమస్యలను పక్కన పెట్టి కేసీఆర్ భజన చేయడానికే మల్లారెడ్డి అసెంబ్లీకి హాజరయ్యారని ఎద్దేవా చేశారు. పార్టీ నగర అధ్యక్షుడు గొనే శ్రీనివాస్, 14 వ డివిజన్ కార్పొరేటర్ కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, బీజేపీ ప్రధాన కార్యదర్శి డి.వెంకటా చారీ,ఓ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు అదిమూలం కరుణాకర్,నాయకు బి.తిరుమలేష్,పినాగేంద్ర చారి, బూత్ అధ్యక్షులు ధర్మపురి అరవింద్, సీహెచ్ కష్ణ పి.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపంపిణీ వ్యవస్థను మెరుగుపర్చేందుకు కమిటీలు

- **హైదరాబాద్ డీఎస్‌వో రమేష్**

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత మెరుగువర్చేందుకు కమిటీలను ఏర్పాటు చేసి.. అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని హైదరాబాద్ జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఎ. రమేశ్ తెలిపారు. పౌరసరఫరాల శాఖ అంబర్‌పేట్ సర్కిల్ విజిలెన్స్ కమిటీ సమావేశాన్ని బుధవారం అంబర్‌పేట సర్కిల్ కార్యాలయంలో నిర్వహించారు. కమిటీ సభ్యులతో జాతీయ ఆహార భద్రత పథకం చట్టం, ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన అంశలపై చర్చించారు. అనంతరం డీఎస్‌వో రమేష్ మాట్లాడుతూ జాతీయ ఆహార భద్రత చట్టం ప్రకారం ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లా, మండల, సర్కిల్ స్థాయిలో ప్రజా ప్రతినిధులు, స్థానిక సంఘాల కమిటీ ప్రతినిధులు, అంగన్వాడీ, ఎస్సీ, ఎస్టీ, వికలాంగుల సంఘాల సమన్వయంతో విజిలెన్స్ కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో స్థానిక కార్పొరేటర్లు, అంబర్‌పేట సర్కిల్ ఏసీఎస్ దీప్తి, సర్కిల్ రేషన్ డీలర్ల సంఘం నాయకులు, ఐసీడీఎస్, ఎస్సీ, ఎస్టీ, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- **తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మారుతీ రావు**

నవతెలంగాణ -నాచారం

నాచారం పారిశ్రామిక వాడలోని రోడ్ నెంబర్ 6లో గల జూలా రామ్ రాజ్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బూరుగు మారుతీ రావు ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ను కలిసి ఫిర్యాదు చేశారు. పరిశ్రమలో 17 సంవత్సరాల కాలంగా పనిచేస్తున్న కార్మికులను చెప్పాపెట్టకుండా విధుల్లో నుంచి తొలగించి కంపెనీని మహబూబ్ నగర్ జిల్లా బాలనగర్ తరలించారని పేర్కొన్నారు. చట్టబద్ధంగా కార్మికులకు సెటిల్మెంట్ చేయకుండా కార్మికులను రోడ్డున పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీ తరలించే ముందు సెటిల్మెంట్ నోటీస్ ఇవ్వకుండా కనీసం కార్మికులకు తెలియకుండా కంపెనీని తరలించడం చట్ట విరుద్ధమని కార్మిక సంఘాల నాయకులు లేబర్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. కార్మికుల చట్టం ప్రకారం ఉద్యోగ భద్రత, సెటిల్మెంట్, బోనస్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తీగుళ్ల శ్రీనివాస్ గౌడ్, కార్మికులు పర్వీన్, లక్ష్మి, నరసింహ, అనిల్, రాజు, కుమార్ పాల్గొన్నారు.

ఆలయ హుండీ ఆదాయం రూ. 41 లక్షలు

నవతెలంగాణ-సంతోష్ నగర్

కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం హుండీ లెక్కింపు ఆదాయం సుమారు 41 లక్షల 2041 రూపాయలు, 158 వందల అమెరికా డాలర్లు వచ్చినట్లు కార్యనిర్వాహక అధికారి శ్రీనివాస శర్మ తెలిపారు. బుధవారం కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి దేవాలయంలో హుండీ లెక్కించారు. శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. దేవాదాయ శాఖ పరిశీలకులు పి మాణిక్ ప్రభు ,ఆలయ ఈఓ శ్రీనివాస శర్మ,చైర్మెన్ ఈశ్వరమ్మ యాదవ చేగోని మల్లేష్ గౌడ్, చి.హెచ్.యాది రెడ్డి, ,నర్రే. శ్రీనివాస చూలేకార్ అనిత రాజు గౌడ్ , చాతిరి అఖిల సాగర్, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు మధు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేతల అవినీతిని ప్రశ్నిస్తే భౌతిక దాడులా..?

- **బీజేపీ రాష్ట్ర చీఫ్ బండి సంజయ్**
- **పార్టీ నేతకు పరామర్శ**

నవతెలంగాణ-బోడుప్పల్

అధికార పార్టీ తప్పిదాలను ప్రశ్నించినందుకే కార్యకర్తలపై పోలీసులను ఉసిగొల్పి భౌతిక దాడులకు పాల్పడుతున్నారని తెలంగాణ బీజేపీ చీఫ్ బండి సంజయ్ అన్నారు. మేడ్చల్ జిల్లా పరిధిలోని పీర్జాదీగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ చైతన్య కళాశాల వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలని ధర్నా చేస్తున్న సందర్భంగా పోలీసుల దాడిలో గాయపడిన బీజేవైఎం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బండారు పవన్ రెడ్డిని మేడిపల్లి లోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో ఆయన పరామర్శించారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ పోలీసులు ప్రభుత్వ అధికారుల్లా కాకుండా కేసీఆర్ ఏజెంట్లుగా పని చేయడం సరైనది కాదన్నారు. బీఆర్ఎస్ నేతల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని గత వారం రోజుల క్రితం ఇదే ప్రాంతంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు పేకాట ఆడుతూ అడ్డంగా దొరికినా కూడా వారిపై చర్యలు తీసుకునే ధైర్యం లేని పోలీసులు నేతల డ్రైవర్లపై కేసులు నమోదు చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. అదే ఘటనలో జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన కూడా ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం చూస్తుంటే ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం బతికే ఉందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.పరామర్శించిన వారిలో బీజేపీ నేతలు పెద్ది మోహన్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పీ.విక్రం రెడ్డి, సామల పవన్ రెడ్డి,కుంభం కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.

20 నుంచి సూత్ర ఎగ్జిబిషన్

నవతెలంగాణ- బంజారాహిల్స్

'సూత్ర ఎగ్జిబిషన్' ఈ నెల 20 నుంచి 22 వరకు హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణలో జరగనుంది. బుధవారం బంజారా హిల్స్‌లో బ్రోచర్‌ను ప్రముఖ నటీమణులు, మోడల్స్ ఆవిష్కరించారు. ఈ ఎగ్జిబిషన్ భారతదేశం నలుమూలల నుంచి వచ్చిన కొన్ని తాజా, అత్యంత డిమాండ్ ఉన్న ఔత్సాహిక డిజైనర్ల ప్రత్యేక సేకరణను క్యూరేట్ చేస్తుంది. సూత్ర ఎగ్జిబిషన్ లో దుస్తులు,ఆభరణాలు, ఉపకరణాలు, సౌందర్య ఉత్పత్తులు, సౌందర్య సాధనాలు, సువాసనలు, గృహ అలంకరణ, బహుమతులు, వినియోగ వస్తువులు ఉంటాయని చెప్పారు. రాబోయే సీజన్ కోసం వారి వార్డ్‌రోబ్‌లో కొన్ని ప్రత్యేకమైన చేర్పులను కనుగొనడానికి సందర్శకులకు ఇది ఒక అద్భుతమైన అవకాశమన్నారు. ఢిల్లీ, కోల్‌కతా, జైపూర్, పూణె, ఇండోర్, రాయపూర్:, అహ్మదాబాద్, బెంగళూరు, భోపాల్, సూరత్, కొల్హాపూర్, బెంగళూరు, కోయంబత్తూరు, మంగళూరు, అనేక ఇతర.. అన్ని డిజైనర్ సేకరణలను ఒకే గొడుగు కిందకు తీసుకురావడానికి లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రదర్శన కొనసాగుతుందని నిర్వాహకులు వెల్లడించారు.

కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి బీజేపీ జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా నియమితులయ్యారు.

నవతెలంగాణ-హయత్‌నగర్